విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 1-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

704674

సంపుటి 25 సంచిక 186 | విజయవాడ 23—10—75 గురువారం | 6 పేజీలు 25 పైసలు

'ఒపెక్' సమావేశం ముగింపు

వియన్నా అక్టోబర్ 22

వర్ధమాన దేశాలకు సహాయ నిధి ఏర్పరిచే విషయమై పెట్రోలియం ఎగుమతి దేశాల (ఒపెక్) ఆర్థిక మంత్రిత్వశాఖల నిపుణులు నాలుగు రోజుల పాటు జరిపిన సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

ఇదీలోకం

అనుభవం లేనిఅమాయకుడా, నీ సినిమాకి డబ్బెలాగొస్తుందయ్యా? అందులో యేమన్నా రేప్ సీనులు, క్లబ్ డాన్సులూ పెట్టావా మరి?

ప్రభుత్వోద్యోగుల సెలవు నిబంధనల సడలింపు

హైదరాబాద్, అక్టోబర్ 22

సర్వీసులో ఉండగా మరణించే ప్రభుత్వోద్యోగులు, సూపర్ యాన్యూవేషన్ వయసు వచ్చాక రిటైర్ అయ్యే ఉద్యోగుల విషయంలో సెలవు నిబంధనలను మరింత సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నిర్ణయం మేరకు సర్వీసు మధ్యలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సెలవు జీతం చెల్లిస్తారు వింధసు గానీ దానికి సమమైన ఇతర సౌకర్యాల వల్లగానీ ఈ చెల్లింపులో కోత ఉండదు. 120 సెలవుల వరకూ సెలవు జీతం యివ్వబడుతుంది

సూపర్ యాన్యువేషన్ తేదీకి ప్రభుత్వోద్యోగులు ఎర్నర్డ్‌లీవ్, ప్రివిలేజ్‌డ్‌లీవ్‌లను సగదు చేసుకోవచ్చును. ఇది 120 సెలవుల గరిష్ట పరిమితిలో పరిధసు మంజూరు చేసే అధికారి అనుమతితో జరగాలి. సూపర్ యాన్యువేషన్ సాధారణ తేదీలో సాధారణంగా ఆమోదయోగ్యమయే పద్ధతిలోకాక, ఈ కాలానికి సెలవు జీతం వింధసు గానీ దానితో సమానమైన సౌకర్యాల వల్లగానీ తగ్గించబడదు.

శ్రీ వెంగళరావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, అక్టోబర్ 22

రాష్ట్ర సమస్యలపై ప్రధాని శ్రీమతి గాంధీ, ఇతర కేంద్ర నాయకులతో చర్చలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడి నుండి ఢిల్లీ వెళ్ళారు

నవంబర్ 17 న హైదరాబాద్ రానున్న ప్రధాని కార్యక్రమాన్ని ఈ చర్చల్లో ఖరారుగా రూపొందించగలరని భావిస్తున్నారు.

దేశంలో భారీగా ఆహార ధాన్యాల నిలవకుయోచన

ఆహార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఛోప్రా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 22

భారత ఆహార కార్పొరేషన్ దళారీ వారీగా ఆహార ధాన్యాలను పెద్ద యెత్తున నిలవ చెయ్యాలని యోచిస్తోంది

విభిన్న సాయిలలో ఆహార ధాన్యాలను రవాణా చెయ్యడంలో వచ్చే నష్టాన్ని ఆ విధంగా నిలవ చెయ్యడంద్వారా తగ్గించుకోవడానికి సహాయ పడుతుందని రవాణా భారీతనను తగ్గిస్తుందని ఆహార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఆర్ యన్. ఛోప్రా అన్నారు.

ఆ ఎత్తకంక్రింద ధాన్యం నిలవ చేసేందుకుగాను ఐదు భారీ గోడౌన్లు వాటిలో మూడు వ జాబితా - మోగా, జగ్రాం, ఖన్నాలలోను, రెండు ఉత్తరప్రదేశ్‌లో - లక్నో ఖజ్జాలోను నిర్మించేందుకు ప్రపంచ బ్యాంకు సహాయం యివ్వడానికి సంసిద్ధత తెలిపింది. అప్పుడే పై ప్రదేశాల్లో గోడౌన్ల నిర్మాణం ప్రారంభం అయింది కూడా.

ఆహార ధాన్యాలు పెద్దయెత్తున నిలవ చేసేందుకు నిర్మించవలసిన గోడౌన్ల విషయంలోను, అవసర నిలవల సేకరణ విషయంలోను ప్రభుత్వ పరిపాలనా సంస్థ పరిశీలన ప్రారంభించింది. మూడునెలల్లో వ్యవసాయ మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పించబడుతుంది.

ముగురు సభ్యులతో కూడిన కేంద్ర ప్రభుత్వ సీనియరు అధికారుల, ఆహార కార్పొరేషన్ అధికారుల ప్రతినిధివర్గం ఛోప్రా నాయకత్వం క్రింద ఆహారధాన్యాలు నిలవ, పంపిణీ చేయడానికై తీసుకోవలసిన వివిధ అంశాలు పరిశీలించేందుకు యిటీవల అమెరికా కెనడా, జపాన్ వెళ్ళివచ్చింది

ఆయా దేశాలలో ఆహార ధాన్యాలు పెద్దఎత్తున నిలవ చెయ్యడానికి, రవాణా ఏర్పాట్లు, అవసర నిలవల ఏర్పాట్లు విషయంలో అనుసరించిన పథకాలను ప్రతినిధివర్గం పరిశీలించింది.

భారత ప్రభుత్వం, ఆహార కార్పొరేషన్, ప్రపంచ బ్యాంకు, భారత దేశంలో ఆహార ధాన్యాలు భారీ యెత్తున నిలవ చెయ్యడానికి ఆధునిక గోడౌన్ల నిర్మాణ, రవాణా సౌకర్యాలకై సంయుక్తంగా చేసే ఆర్థిక సహాయంలో భాగంగానే యీ ప్రతినిధి వర్గం తన పర్యటన జరిపింది.

దేశంలోని వివిధ రేవులలో భవిష్యత్తులో దిగుమతి చేసుకోబోయే ఆహార ధాన్యాల సరవరాకు గల అవకాశాలను ప్రస్తుతం మరొక బృందం పరిశీలిస్తోంది.

పెద్ద యెత్తున ఆహార ధాన్యాల రవాణాకు మూతపెయబడిన వాగన్ల నిర్మాణానికిగాను తగిన ఏర్పాట్లు జేయడానికిగాను రైల్వేలతో సంప్రతింపడం జరుగుతోంది.

భారత, సోవియట్ ప్రజల రూపురేఖలపై సంయుక్త పరిశోధనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21

భారతదేశం, సోవియట్ యూనియన్‌ల ప్రజల రూపురేఖలు, శరీర సౌష్టవం పై భారత గణాంకసంస్థ సోవియట్ యూనియన్ సైన్స్ అకాడమీ వచ్చే సంవత్సరం పెద్ద యెత్తున పరిశోధనలు జరుపుతారని ఎ. పి యన్. వార్తాసంస్థ తెలియజేసింది.

భారత గణాంకసంస్థ కార్యదర్శి, డైరెక్టర్ డాక్టర్ సి ఆర్ రావు యీ రంగంలో యింతవరకు జరిగిన అధ్యయనం, గణాంక సంస్థ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ మహాలనోబిస్ సిద్ధాంత ప్రాతిపదికపై జరిగిందనీ, భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు సోవియట్ యూనియన్ ప్రజలకుమధ్య దార్శనిక క్రమంలో ఉభయదేశాల ప్రజలు పరస్పరం కలసివుండడంవల్ల నిన్నటి సంబంధాలు కలవని యిదివరకే నిరూపింపబడినట్లు తెలిపారు

మీసా క్రింద 21 మంది అరెస్టు

బొంబాయి అక్టోబరు 21

మహారాష్ట్రలో నేడు మీసా క్రింద 21 మంది వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

నాగపూర్‌లో తొమ్మండుగురు, అమరావతిలో ఏడుగురు, పూనాలో నలుగురు, నాందేడులో ఒకరు అరెస్టయారు.

వారు కాక, పూనాలో డి ఐ. ఆర్. క్రింద-మరో యిద్దరు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

విశాఖ శాఖకు ఎగుమతి దిగుమతి

విశాఖపట్నం, అక్టోబర్ 22

ఆహార ధాన్యాలు, ఎరువుల దిగుమతి, ఎగుమతులను చేపట్టవలసిందిగా ఆహార కార్పొరేషన్ విశాఖశాఖను కేంద్ర ఆహార వ్యవసాయశాఖ కోరింది.

దీనికై స్టీవిడోర్ లైసెన్స్ సంపాయించాలని ఆహార కార్పొరేషన్, శాఖకు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిసిందని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నాయి. కార్పొరేషన్ శాఖ ఎగుమతి దిగుమతులకు ప్రవేశిస్తే స్టీవ్‌డోరింగ్ ఖర్చులు 15 శాతం తగ్గుతాయని ఆ వర్గాలు తెలిపాయి.

భార్యను చంపబోయి పోలీసు కస్టడీకి చేరుకున్న ఇంజనీరు

బొంబాయి, అక్టోబరు 22

చిన్న కుటుంబ కలహంతో ఉన్నత విద్యావంతురాలైన తనభార్యను కిరోసిన్ పోసి తగలబెట్టడానికి ప్రయత్నించిన ఒక ఇంజనీరు పోలీసు కస్టడీకి చేరుకున్న ఉదంతం ఇక్కడకు తెలియవచ్చింది.

ఉత్తర బొంబాయి శివారులోని ఖండేలీలో ఈ ఘటన జరిగింది

ఈ ఇంజనీరు ఒక ప్రసిద్ధ ఇంజనీరింగ్ సంస్థలో పని చేస్తున్నారు అతని భార్య డాక్టర్ ఇద్దరూ యువవయస్కులు వారి బంధువు లొకరికి కొంత డబ్బు ఇవ్వడంపై వారిద్దరిమధ్య మాటా మాటా పెరిగింది సహనాన్ని కోల్పోయిన భర్త ఆమె వంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు.

ఈ ఘటన జరిగిన వెంటనే ఆ ఇంజనీరూ, ఇరుగుపొరుగువారు ఆమెను అస్పత్రిలో చేర్చారు. ఆమె పరిస్థితి విషమంగావుందని పోలీసులు తెలియజేశారు ఆ ఇంజనీరును పోలీసులు అదుపులో తీసుకున్నారు.

భద్రతా సంఘంలో సభ్యత్వ సమస్య

భారత్-పాకిస్తాన్‌ల మధ్య ప్రతిష్టంభన కొనసాగింపు

బనాస, అక్టోబరు 22

భద్రతా సమితిలో భారీ ఏర్పడనున్న స్థానానికి భారత్ - పాకిస్తాన్‌లలో ఎవరు ఎన్నిక కావాలన్న విషయమై బహుజాతి సమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిష్టంభన నిన్న రెండవరోజు వరకు కూడా కొనసాగుతూనేవుంది.

నిన్న సర్వసభ్య సమావేశం మరోసారి ఓటింగ్ తీసుకున్నది. పాకిస్తాన్ సభ్యత్వానికి అనుకూలంగా 75, భారత్ అనుకూలంగా 58 ఓట్లు లభించాయి ఏ పక్షం గెలుపొందాలన్నా కనీసం 89 ఓట్లు రావాలి. ఈ విషయమై ఓటింగ్ జరగడం గత రెండురోజుల్లో ఇది ఏడవసారి పరిశీలనలేనందున ఓటింగ్ అసంపూర్తి అని సమితి అధ్యక్షులు ప్రకటించారు

ఒక దేశం పోటీనుండి విరమించుకోవడం లేక భద్రతా సమితిలో రెండు సంవత్సరాలు పదవీకాలాన్ని చెరో సంవత్సరం పంచుకోవడం మినహా మరో మార్గం కనిపించడంలేదని పి. టి. ఐ. ఓలేకరి తెలియజేస్తున్నారు

ఓటింగ్ వాయిదాను అధ్యక్షుడు ప్రకటించినపుడు పాకిస్తాన్, చైనా ప్రతినిధులెవరూ సభలో లేరు.

విషంకోసం రక్తం అమ్మిన యువకుడు

త్రిచూర్ అక్టోబరు 22

ఆత్మహత్య చేసుకుందామంటే విషానికి డబ్బులేని యువకుడు బ్లడ్ బ్యాంక్‌లో రక్తం అమ్మి డబ్బులు సంపాయించాడు

ఇక్కడికి 15 మైళ్ళదూరంలో కొడకర వద్ద హైస్కూలు పరండాలో పడి వున్న పాతికేళ్ళ యువకుడి శవం ఎక్కనున్న ఉత్తరంలో యీ విషయం ఉంది

ఎంతకాలం వెతికినా ఉద్యోగం దొరకలేదు. అశాభంగం చెందాడు ఆత్మహత్యకు నిర్ణయం చేసుకున్నాడు తననిర్ణయాన్ని సురక్షితంగా అమలు చేయాలంటే విషం కొనుక్కోవడానికు డబ్బులేవు యింటిలో కొత్త బడియా వచ్చింది. త్రిచూర్ జిల్లా అస్పత్రి వద్దవున్న బ్లడ్ బ్యాంకుకు వెళ్ళి కొంతరక్తం అమ్ముకున్నాడు ఉద్యోగం లేకపోయినప్పటికీ (దాని లేకుండా ప్రాణం తీసుకోవడానికి కావలసిన) ధనం అర్జించాడు

జానెవరో ఆ యువకుడు లేఖలో చెప్పలేదు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపారు

డ్రైనేజి కాల్వల నిర్వహణకై సెస్సు

రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్ అక్టోబరు 22

రాష్ట్రంలో మురుగునీటి పారుదల పథకాలవల్ల లాభపడిన వారినుండి వచ్చే ఆర్థిక సంవత్సరంనుండి ఎకరాకు రెండు రూపాయల వంతునళ్ళాలనెస్సు వసూలు చేయాలని రాష్ట్రప్రభుత్వం తలపెట్టింది

మురుగునీటి పారుదల కాల్వల నిర్వహణ ఖర్చులకుగాను ఈ సెస్సును తలపెట్టినట్లు మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఎ కృష్ణమూర్తినాయుడు నేడిక్కడ చెప్పారు

ఈ సెస్సు వసూలుకు సంబంధించిన నిర్ణయం డ్రైనేజిబోర్డు స్థాయిలో తీసుకోనున్నట్లు ఆయన ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. నవంబరునెల మూడవవారంలో కొత్తగా సంస్సువద్ద బోర్డు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి కూడా ఇందులో పాల్గొంటారని భావించబడుతున్నది.

మురుగునీటి పారుదల పథకాలవల్ల లాభపడ్డవారినుండి కాల్వల నిర్వహణ సెస్సు వసూలు చేయాలన్న విషయంలో బోర్డుసభ్యులందరూ ఏకాభిప్రాయం కలిగి వున్నారని మంత్రి తెలిపారు

మురుగునీటి-పారుదల ఎత్తకానికిమాత్రం ఇప్పటికి రైతులనుండి రు 22 కోట్లు వసూలు అవుతుందని తెలిపారు 1980 తదుపరి ఈ సెస్సు వసూలుచేయబోవన్న ప్రభుత్వ హామీని ఆయన పునరుద్ఘాటించారు

ప్రస్తుత మురుగునీటి పారుదల పథకాల క్రింద దాదాపు 21 లక్షల ఎకరాల భూమి వుందనీ, సెస్సుద్వారా 11 సంవత్సరాల కాలంలో (ఇప్పటికి 6 సంవత్సరాలలో పూర్తి అయింది) రు 30 కోట్లు వసూలు అవుతుందని అశిస్తున్నామని శ్రీ నాయుడు చెప్పారు ఈ పథకాలు పూర్తి చేయడానికి రు. 66 కోటు అవసరం. అయితే ఇంత వరకు ప్రభుత్వం తన వాటాగా ఏమీ ఖర్చుచేయలేదని ఆయనఅంగీకరించారు కాల్వల నిర్వహణకు కొంత డబ్బు చెల్లించడానికి రైతులు కూడా పలు సందర్భాలలో సముఖతను వెల్లడించి వున్నారని అందువల్ల ఈ శాశ్వత సెస్సు పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని ఆయన తెలిపారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కూడా కొంత ధనాన్ని డ్రైయినేజి పథకాలకు కేటాయిస్తుందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు. డ్రైనేజ్ పథకాల క్రింద రిజర్వాయర్‌తోసహా ఐదుమేరు పథకాన్ని వచ్చే సంవత్సరం చేపడతామని తెలిపారు.

కృష్ణా-గోదావరి డెల్టాల్లో 13.55 లక్షల ఎకరాలకు నీరు

కృష్ణా-గోదావరి డెల్టాల్లో రెండవపంటకుగాను 13 లక్షల 55 వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతుందని మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ చెప్పారు

గోదావరి డెల్టాలోని లోకలైజ్‌డ్ ఆయకట్టులో 3.68 లక్షల ఎకరాలు. 1.37 లక్షల ఎకరాలలో వాణిజ్య పంటలకు తోడు అదనంగా మరో 2.5 లక్షల ఎకరాలకు మొత్తం 7.55 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు.

కృష్ణా డెల్టాలో ప్రస్తుతం వున్న 3 లక్షల ఎకరాలకు తోడు మరో 3 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతుంది.

నాగార్జునసాగర్ కాల్వలద్వారా నీటి సరఫరావల్ల కృష్ణాడెల్టాలో రెండవ పంట క్రింద సాగయ్యే ప్రాంతం ఇంకా పెరగవచ్చునని మంత్రి చెప్పారు. ఎడమకాల్వ క్రింద 180 వేల ఎకరాల మాగాణికి, 30 వేల ఎకరాల అరుతడి భూమికి కుడి కాల్వ క్రింద లక్ష ఎకరాల మాగాణి 150 వేల ఎకరాల అరుతడి భూమికి నీరు లభ్యం కావచ్చును

వంశధార ప్రాజెక్టుక్రింద 1977 లో నీరు విడుదల

1977 జూన్ నాటికి వంశధార ప్రాజెక్టు క్రింద నీరు విడిచిపెట్టడుతుందని ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు,

ఈ ప్రాజెక్టుకు యీ సంవత్సరానికి ప్రభుత్వం రు. 1 కోట్లు కేటాయించిందనీ వచ్చే సంవత్సరం రు. 4 కోట్లకు పెంచుతామనీ చెప్పారు.

ప్రాజెక్టు తొలి దశకు రు 18 కోట్లు ఖర్చు కాలదని అంచనా వెయ్యడం జరిగిందనీ, క్రమేణా యీ ప్రాజెక్టుకు ప్రభుత్వం కేటాయింపులను పెంచుతూ వచ్చిందనీ తెలిపారు.

గత సంవత్సరం కేవలం కోటీ 25 వేల రూపాయలు కేటాయించగా యీసంవత్సరం దానిని రు. 3 కోట్లకు హెచ్చించడం జరిగింది.

ఈ సంవత్సరం కేటాయింపబడిన మొత్తంనుండి రు 83 లక్షలే ఖర్చు పెట్టడం జరిగింది.

ప్రాజెక్టు రెండవదశ కార్యక్రమానికి కూడా రు. 18 కోట్లు ఖర్చవుతుందని అంచనావేయడం జరిగింది. రెండు దశల నిర్మాణం పూర్తికాగానే, ప్రాజెక్టుక్రింద మూడులక్షలఎకరాల భూమిలోమొదటి దశలో 1,48 వేల ఎకరాలు మిగిలినభూమి రెండవ దశ నిర్మాణం పూర్తయిన తర్వాత సాగు

[మిగతా 2 వ పేజీలో]

ప్రకాశంజిల్లాకు వెయ్యి టన్నుల అమ్మోనియం

ముఖ్యమంత్రి ఆదేశం

ఒంగోలు, అక్టోబరు 22

ప్రకాశం జిల్లాలోనివిపొగాకు రైతులకు అవసరంగా వెయ్యి టన్నుల అమ్మోనియం సల్ఫేటు సరఫరా చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వ్యవసాయశాఖ డైరెక్టరును ఆదేశించారు.

రైతులకు వెంటనే ఎరువుల సరఫరాకు ఏర్పాటు చేయవలసిందిగా డైరెక్టరు డిప్యూటీ డైరెక్టరును ఆదేశించారు.

ఇతర జిల్లాల నిలవలనుంచి వెయ్యి టన్నుల ఎరువులను ప్రకాశం జిల్లాకు తరలిస్తారు

ఈ యేడు ప్రకాశం జిల్లాలో 2 లక్షల ఎకరాల భూమిలో పొగాకు వంట వండిస్తున్నారు,

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ నెల 19 న ఇక్కడున్న సందర్భంగా పొగాకు రైతులు వెళ్ళి ఎరువులు సరఫరా చేయవలసిందిగా అయనను కోరినమీదట పై చర్యలు తీసుకోవడం జరిగింది (ఎ. వి.)

వాతావరణం

మద్రాసు, అక్టోబరు 22

గత 24 గంటల్లో కేరళలోనూ, కర్నాటక తీరప్రాంతంలోనూ ఆంధ్ర కోస్తా ప్రాంతంలోనూ చెదురు మదురుగా వర్షాలు పడ్డాయి.

రాయలసీమ, ఉత్తర కర్నాటక ప్రాంతాల్లో వాతావరణం పొడిగావుంది.

వచ్చే 48 గంటల్లో తమిళనాడు, ఆంధ్ర కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షాలు పడే సూచనలున్నాయని ఇక్కడి వాతావరణ పరిశోధక కేంద్రం తెలిపింది

ఢిల్లీలో ప్రమాదాలలో 130 మంది మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 21

భారత రాజధాని ఢిల్లీలో గత మూడు నెలల్లో 130 మంది ప్రజలు ప్రమాదాలకు గురై చనిపోయారు,

గత సంవత్సరం యిదే కాలంలో 100 మంది ప్రమాదాలకు గురై చనిపోయినట్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ నిహిల్ కుమార్‌సింగ్ యిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య పెరిగివప్పటికీ, గత మూడు నెలల్లోను ప్రమాదాల సంఖ్య 12 శాతం తగ్గినట్లు ఆయన వర్ణించారు.

యీ సంవత్సరం అదేకాలంలో ప్రజలు గాయపడిన ప్రమాదాల సంఖ్య కొద్దిగా తగ్గిందని అన్నారు.

గత సంవత్సరం యిదే కాలంలో కంటే యీ సంవత్సరం ట్రాఫిక్ విభాగం విధించిన శిక్షలు, రిజిష్టరు చేసిన కేసుల సంఖ్య 33 శాతం పెరిగిందని చెప్పారు.

గత సంవత్సరం 3 నెలలలో కంటె, యీ సంవత్సరం అదే కాలంలో ట్రాఫిక్ డిపార్టుమెంటుకు జరిమానాల రూపంలో రు. 7 లక్షలు ఎక్కువ ఆదాయం లభించిందని తెలిపారు.

తమిళనాడు శాసనసభ శ్రద్ధాంజలి

కామరాజ్‌వాడార్ మృతికి

మద్రాసు, అక్టోబరు 22

పేదిరికేటు నాయకుడు కామరాజు, రాష్ట్రానికు పనికవడినవర్గాలమంత్రి యన్. వి. నటరాజన్ మృతికి తమిళనాడు శాసనసభ నేడు సంతాపం ప్రకటించింది.

సంతాప తీర్మానం ఆమోదించిన తర్వాత శాసనసభను రేపటికి వాయిదావేశారు

మరణించిన నాయకులపట్ల గౌరవసూచకంగా సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యానికి కామరాజు వెలుగులుంటివాడనీ, తమిళనాడు అభివృద్ధికి మార్గదర్శి అనీ వర్ణిస్తూ తీర్మానం ఆమోదించారు.

శుక్రగ్రహ కక్ష్యకు వీనస్ - 9 చేరిక

మాస్కో, అక్టోబరు 22

సోవియట్ ప్రయోగించిన మానవరహిత అంతరిక్షనౌక "వీనస్-9"శుక్రగ్రహకక్ష్యలో నేడు ప్రవేశించిందని టాస్ వార్తాసంస్థ తెలిపింది

మేఘావృతమై వుండే యీ గ్రహానికి కృత్రిమ ఉపగ్రహం పంపడం యిదే ప్రథమం

వియన్నాలో టర్కీ రాయబారి హత్య

వియన్నా, అక్టోబర్ 22

ఆస్ట్రియాలోని టర్కీ రాయబార కార్యాలయంపై నేటి మధ్యాహ్నం ముగ్గురు సాయుధ దుండగులు దాడిచేసి టర్కీరాయబారి దేవిన్‌ట్యునాలిగిరిను హత్యచేశారని పోలీసు, విదేశాంగశాఖ అధికార్లు ప్రకటించారు.

భోపాల్‌లో రాష్ట్రపతి

భోపాల్, అక్టోబరు 22

భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేటి ఉదయం ప్రత్యేక ఐ ఎ. ఎఫ్. విమానంలో యిక్కడికి వచ్చారు. ఆయన యిక్కడ రెండు రోజులు పర్యటన జరుపుతారు.

ఆయన బైరాషర్ విమానాశ్రయానికి వచ్చి, విమానం దిగగానే, మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ యన్ యన్. సిన్హా, ముఖ్యమంత్రి శ్రీ పి సి. సేథీ పూలమాలలు వేసి ఆహ్వానించారు.

భారత - సోవియట్ సంయుక్త కమిషన్ కో చైర్మన్‌గా శ్రీ హక్సర్

న్యూఢిల్లీ, అక్టోబరు 21

భారత - సోవియట్ ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకార సంయుక్త కమిషన్ కో చైర్మన్‌గా ప్రణాళికాసంఘం డిప్యూటీ చైర్మన్ శ్రీ పి యన్. హక్సర్ నియమింపబడ్డారు

ప్రణాళికా మంత్రి కీ. శే శ్రీ డి పి. ధార్ స్థానంలో కమిషన్ కో-చైర్మన్‌గా హక్సర్ నియమింపబడ్డారు

కమిషన్ మూడవ సమావేశం వచ్చే సంవత్సరారంభంలో జరుగుతుంది కమిషన్ సమావేశానికి సన్నాహంగా, ప్రస్తుతం ఢిల్లీలో సోవియట్ అధికారులు ఆయా శాఖల సంబంధించిన మంత్రులతో చర్చలు జరుపుతున్నారు

హక్సర్ నియమకంపట్ల సోవియట్ వర్గాలు హర్షం తెల్పినట్లుమాస్కో నుంచి వచ్చిన వార్తలద్వారా తెలియవస్తోంది. భారత-సోవియట్ యూనియన్‌ల మధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధికి భారతదేశం ఎంత ప్రాధాన్యత యిస్తున్నదీ హక్సర్ నియామకాన్నిబట్టి వారు అవగాహన చేసుకుంటున్నారు

2 వేలమంది ప్రతినిధులతో చరిత్రాత్మక అంతర్జాతీయ మహిళా మహాసభ

135 దేశాల ప్రాతినిధ్యంతో బెర్లిన్‌లో ప్రారంభం

బెర్లిన్, అక్టోబరు 22

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేయబడిన ప్రపంచ మహిళా మహాసభ మొన్న జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ రాజధాని బెర్లిన్‌లో ప్రారంభమయ్యింది

135 దేశాల నుండి 75 మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, దాదాపు రెండు వేలమంది మహిళలు ఈ సభలో పాల్గొంటున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్న ప్రప్రథమ అంతర్జాతీయ మహాసభ ఇదే అత్యంత శాంతి ప్రాతిపదికపై జరుగుతున్న ఈ మహాసభ శుక్రవారంలో ముగుస్తుంది.

ప్రారంభ సమావేశానికి అంతర్జాతీయ సమ్మేళన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ఫెడ్రాబాన్ అధ్యక్షతవహించారు జి డి ఆర్ కమూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఎరిక్ హోనెకర్, దేశాధ్యక్షులు విల్హెల్మ్ పీక్ ప్రధాని సింధర్‌మాన్‌తో ఎహో జి డి ఆర్ ప్రభుత్వ ప్రతినిధివర్గ సభ్యులు వేదికను అలంకరించారు

అతిథ్యాన్ని నిర్వహిస్తున్న జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ తరపున హోనెకర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిరాయుధీకరణ కొరకు అంతర్జాతీయ భద్రత కొరకు విశ్వశాంతి కొరకు పోరాడుతున్న సోషలిస్టేతర దేశాలలోని మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు పీడనకు గురవుతున్న ప్రజలజాతీయవిముక్తి ఉద్యమాలకు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌నుండి నైతిక, భౌతిక సహాయం ఎల్లప్పుడూవుండుందని ఆయన హామీ యిచ్చారు.

దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వాన్ని, చిలీ, స్పెయిన్‌లోని నియంతృత్వ ప్రభుత్వాలను బహిష్కరించడాన్ని జి డి ఆర్ కొనసాగిస్తుందని ఆయన ప్రకటించగానే సభలో సుదీర్ఘ హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

మహిళలకు సమాన ప్రతిపత్తిని, అన్ని రంగాలలో సమాన అవకాశాలను కల్పించడం జి డి ఆర్. సాధించిన అత్యంత ముఖ్యమైన విజయాలలోఒకటనిహోనెకర్ ప్రకటించారు జి డి ఆర్. సోషలిజం అంటే అర్థం స్త్రీ, పురుషు లిరువురికీ "నేటికి భద్రత - రేపటికి హామీ అని ఆయన తెలియజేశారు.

నవంబర్ 17 న రాజధానిలో మహిళల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబర్ 22

ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని వివరించేందుకు నవంబర్ 17 న మహిళల ప్రదర్శన, సభను రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ మహిళా సంవత్సర కమిటీ ఇక్కడ నిర్వహించనుంది.

ఆ సందర్భంగా ఇక్కడి సాంకేతిక సరస్థకు శంకుస్థాపన చేయవలసిందిగా ఈ కమిటీ ప్రధానిని కోరుతుందని మహిళా సంక్షేమమంత్రి శ్రీమతి ఎమ్ లక్ష్మీదేవి నేడిక్కడ చెప్పారు

రాష్ట్ర లాటరీ విధులనుండి ఈ సంస్థకు రు. 10 లక్షల గ్రాంటును ముఖ్యమంత్రి ప్రకటించారు. సంస్థ నిర్మాణానికి రు. 31 లక్షలు ఖర్చవుతుందని శ్రీమతి లక్ష్మీదేవి చెప్పారు.

విశాఖకు పెద్ద నూనె టాంకర్ "వివేకానంద" రాక

విశాఖపట్నం, అక్టోబరు 22

విశాఖ రేవుకు ఎన్నడూ రానంతటి పెద్ద ఆయిల్ టాంకర్ "ఎమ్. వి. వివేకానంద" నిన్న యీ పెందుళాలో భర్గ్ నుండి గత మధ్యాహ్నం ఇక్కడికి వచ్చింది

భారత షిప్పింగ్ కార్పొరేషన్ జపాన్‌కు ఆర్డర్ చేసిన అరు ఆయిల్ టాంకర్లలో ఇదొకటి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దీనిని తీసుకున్నది.

కాలెక్స్ కంపెనీకి సంపే 38 వేల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను మరొక నౌకలోకి దింపింది. మిగతా నూనెను రేపు హల్దియా రేవులో దింపుతుందని పోర్టుట్రస్టు చైర్మన్ శ్రీ వి. కె. రావు పత్రికా గోష్ఠిలో చెప్పారు

పోర్టు హార్బర్‌లో ఓర్‌బెర్తువద్ద దీనికి లంగరు వేశారు.

భూసంస్కరణల సక్రమ అమలుకు తాజా భూమి రికార్డుల అవశ్యకత

రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు అక్టోబరు 22

భూ సంస్కరణలు అమలుచేసే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల సంరక్షణకు భూమి రికార్డులను ఎప్పటికప్పుడు తాజా లెక్కలతో ఉంచడం అత్యవసరమని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి నేడిక్కడ అన్నారు.

అఖిలభారత కాడస్ట్రల్ సర్వే ఏడవ మహాసభను ఆయన ప్రారంభోత్సవం చేశారు:

"గ్రామీణ ప్రాంతాల్లో భూమి హక్కుల రికార్డులు మనరాష్ట్రంలో దాదాపు సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ, పట్టణాలకు సంబంధించి యిలా ఉండని చెప్పలేం. రికార్డులను సరిగా ఉంచకపోతే మతపరమైన భూములు ప్రభుత్వ భూములు అనధికార ఆక్రమణదార్ల చేతిలోకి పోతాయి.

చివరికి యీనాడుగూడా అనేక రాష్ట్రాల్లో తాజా లెక్కలున్న భూమి రికార్డులు లేవు ఇది నిర్వహణా వైఫల్యం అనడంలో సందేహంలేదు.

భూసంస్కరణల అమలు సందర్భంగా, సర్వే భూమి రికార్డుల తక్షణావసరం ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు

నాలుగు రోజులపాటు సాగే ఈ సభ ప్రారంభంలో సర్వే సెటిల్‌మెంటు భూమి రికార్డుల కమ

విశాలాంధ్ర

1975 అక్టోబరు 23 గురువారం

ప్రపంచ మహిళా మహాసభ

త్రూర్పు జర్మనీ రాజధాని బెర్లిన్‌లో గత సోమవారం ప్రారంభం అయిన ప్రపంచ మహిళామహాసభ, మహిళా ఉద్యమ చరిత్రలో ప్రముఖ ఘట్టం. సమానత్వం, అభివృద్ధి, శాంతిసాధన లన్న ప్రధాన అంశాల ప్రాతిపదికగా - అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా, జర్మన్ గడ్డపై ఏర్పడిన ప్రప్రథమ సోషలిస్టుదేశ రాజధాని బెర్లిన్‌లో జరిగే యీ మహాసభకు 135 దేశాలనుండి 2000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరు 250 కి పైగా అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న విముక్తి పోరాటాల ప్రతినిధులు, గెరిల్లాలు, సోషలిస్టు దేశాలలోని నవసమాజ నిర్మాతలు పెట్టుబడిదారీ దేశాలలో కార్మిక-కర్షక ప్రయోజనాలకోసం, వాస్తవమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమానతలు, ప్రజాతంత్ర కోర్కెల సాధనకు విరామమెరుగక పోరాడుతున్న కష్టజీవుల ప్రతినిధులు, జాతి వివక్షతవంటి అతి హేయమైన విధానాలకు వ్యతిరేకంగా ముందుపీటీన వుండి ఉద్యమిస్తున్న వీర నారీమణులు పాల్గొనే యీఅంతర్జాతీయ మహిళా వేదిక, ప్రపంచ వ్యాపితంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను కూలంకషంగా చర్చించుతుంది.

సమాజంలో మహిళల పాత్ర, వారికున్న హక్కులు, అవకాశాలు, బాధ్యతలను మరోసారి పరిశీలించి సామాజికాభివృద్ధిలో తమ వంతు కర్తవ్యాన్ని మహాసభ ప్రబోధిస్తుంది. ఇంతవరకు తమకు నిరాకరించబడిన హోదా, స్థాయిపట్ల యింకే మాత్రం మౌనం వహించబోమని మహిళలు యీ వేదిక ద్వారా స్పష్టం చేస్తారు.

ఈ మహాసభ వివిధ దేశాలలో మహిళాఉద్యమాలు ఎదుర్కొంటున్న సమస్యలనే గాక, ప్రపంచ వ్యాపితంగా శాంతి, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సామాజిక ప్రగతికోసం జరుగుతున్న పోరాటాలను విశ్లేషించి, వాటికి నిర్దిష్టంగా రూపకల్పన చేస్తుంది. ప్రస్తుతం సాగుతున్న ఉద్యమాలకు మరికొంత పుష్టిని సమాకూర్చుతుంది. అలాగే సామనస్యత, అంతర్జాతీయ భద్రత, నిరాయుధీకరణలాంటి ప్రపంచవ్యాపితసమస్యలను చర్చించుతుంది.

ప్రపంచంలో 160 కోట్లమంది శ్రామిక ప్రజల్లో 56 కోట్లకుపైగా మహిళలున్నారు. సంపన్న దేశాలతో సహా పెట్టుబడిదారీ దేశాలలోని మహిళల జీవనపరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. అన్ని విధాలయిన వివక్షతకు గురిఅవుతున్నారు భారతదేశంతోసహా తృతీయ ప్రపంచంలోని దేశాలలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుంది.

వలసవాద అవశేషాలు, దారిద్ర్యం, వెనుకబాటుతనం, నిరాక్షరాస్యత, అమాయకత్వం, సనాతనాచార వ్యవహారాలు యింకా వెంటబడుతూనే వున్నాయి. వేధిస్తూనేవున్నాయి. మనదేశంలో 26 కోట్లకుపైగావున్న మహిళలలో 21 కోట్లకుపైగా నిరక్షరాస్యులుగా వున్నారంటే యీ వెనుకబాటుతనం ఎంత తీవ్రంగావుందో అర్థంచేసుకోవచ్చు.

అలాగే మహిళల హక్కులు, ప్రతిపత్తికి సంబంధించి రాజ్యాంగపరంగా కల్పించిన సౌకర్యాలు యింకా కాగితం మీద్దనే వుండిపోయాయి. ఏదియేమైనా పెట్టుబడిదారీ విధానం క్రింద మహిళల విముక్తి సమానత సాధ్యంకాదు. అది ఒక్క సోషలిజంక్రింద మాత్రమే సాధ్యం.

సమైక్య ఉద్యమ విస్తృతికి ప్రతీకగా యీ మహాసభలో పాల్గొంటున్న భారతదేశ ప్రతినిధివర్గం అక్కడి చర్యలను, నిర్ణయాలను మార్గదర్శిక సూత్రాలను దృష్టిలో వుంచుకొని, భారతి రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో మహిళాభ్యున్నతికి పాటుపడగలదని ఆశిద్దాం.

స్వాతంత్రోద్యమ కాలంనుండి మహిళలు ప్రదర్శిస్తున్న పోరాట పటిమ, త్యాగనిరతి దేశ సౌభాగ్యానికేగాక, విశ్వమానవాళి సంక్షేమానికి దోహదంచేయగలవని మా ఆకాంక్ష.

పశ్చిమ గోదావరిలో 2.6 లక్షల మందికి దృష్టి దోషం

ఏలూరు అక్టోబరు 21

పశ్చిమ గోదావరి జిల్లాలో కంటి చూపు మాంద్యంవల్ల బాధ పడుతున్నవారు లక్షల 60 వేల మంది వున్నారు.

పూర్వ గ్రామంలో నేత్ర చికిత్సా శిబిరం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ టి. కుమారస్వామిరెడ్డి ఇటీవల ఈ విషయం వెల్లడించారు

నేత్ర చికిత్సా శిబిరాల ద్వారా ప్రజల సహకారమైన కృషి చేస్తున్న రోటరీక్లబ్‌లను అభినందిస్తూ, మారుమూల గ్రామాల్లో ఇటువంటి శిబిరాల నిర్వహణ అవసరమని ఆయన అన్నారు

శస్త్ర చికిత్స చేయించుకున్నవారికి కంటి అద్దాలను, ఈ శిబిరాలలో పాల్గొన్న నేత్ర వైద్యులకు మెమొంటోలను కలెక్టర్ అందజేశారు సమితి అధ్యక్షులు శ్రీ వట్టి బంగారయ్య, రోగులకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు

ఈ ముగింపు సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

రాజకోట మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

రాజకోట, అక్టోబరు 22

రాజకోట మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో జనతా ప్రభంజనానికి 13 సీట్లు, కాంగ్రెసుకు 7 సీట్లు లభించాయి. ఇంతవరకు 20 సీట్ల ఫలితాలు ప్రకటించబడ్డాయి.

మిగిలిన 31 సీట్లకు నేటి ఉదయం 11 00 లనుండి లెక్కింపు ప్రారంభమైంది

ఇంతవరకు లెక్కించిన సీట్లలో జనతాకు 12 కాంగ్రెసుకు 7, ఏడింటికి 1 సీటు వచ్చాయి.

గిద్దలూరు నియోజకవర్గంలో పనిచెయ్యని 100 మంచినీటి పంపులు

అర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

హైదరాబాదు అక్టోబరు 21

ప్రకాశంజిల్లా గిద్దలూరునియోజకవర్గంలో ఏర్పాటుచేసిన 150 మంచినీటిపంపులలో 100 పంపులు పనిచెయ్యడంలేదని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు ఒంగోలులో చెప్పారు

తగిన నీరులు లేనందువల్లనో, మెకానికల్ సూపర్‌విజన్ లేనందు మూలంగనో కేవలం అశ్రద్ధ వల్లనో, వాటిని తిరిగి బాగు చేయించడానికి గ్రామ పంచాయితీలుగాని, పంచాయితీ సమితికాని, పరిష్కత్తుగాని శ్రద్ధతీసుకోలేదని ఆయన చెప్పారు రంగారెడ్డి గిద్దలూరు నియోజక వర్గంనుండే ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే

ప్రజాశ్రేయస్సు ప్రయోజనాలు సామాన్యుడికి అందేటట్లు చూడవలసిన అవశ్యకత కలదని ముఖ్యమంత్రితో కలిసి జిల్లాలో జరిపిన పర్యటనపై సమీక్షిస్తూ చెప్పారు.

భూములులేని పేదరైతులకు సాగుకు భూములు ఇచ్చినా, సాగుకు అవసరమైన డబ్బులేక ఆభూములను 50 శాతం మందికి పైగా సాగు చెయ్యడంలేదనిచెప్పారు. కొంత మంది రైతులకు భూములు ఇచ్చినట్లు చెప్పినా, గ్రామాధికారులు వారికి యింకా ఆ భూములు చూపని ఘటనలుకూడా ఎన్నో వున్నాయని అన్నారు.

అటువంటి ఘటనలను గూర్చి తెలుసుకుని, భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోడానికి అధికారులు, అధికారేతరులతో కూడిన బృందాలు ఆయా గ్రామాల్లో వచ్చే నెలలోనైనా పర్యటనలు జరపాలని సూచించారు.

జియుపుర్ రహ్మాన్‌కు వీడ్కోలుసభ

హైద్రాబాదు, అక్టోబరు 22

పి. టి. ఐ తో ఎలేకరిగా పనిచేసినవదలీ విరమణచేసిన ప్రముఖ జర్నలిస్టు శ్రీ జియుపుర్ రహ్మాన్‌కు ప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో గత ఆదివారం సాయంత్రం వీడ్కోలు సభ జరిగింది

ఫ్రెండ్స్ క్లబ్ భవనంలో జరిగిన యీసభకు ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. జర్నలిస్టుగా శ్రీ జియుపుర్ రహ్మాన్ ప్రతిభా విశేషాలను ఆయన పుర్గడించారు. శ్రీయుతులు వార్తసారథి, దీనక్ భట్టాచార్యులు ప్రసంగించిన అనంతరం శ్రీ రహ్మాన్ ఉచితరీతిని తమ కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల తరఫున శ్రీ రహ్మాన్‌కు ఒక గోడగడియారాన్ని శ్రీ నాగేశ్వరరావు అందచేశారు అనంతరం సంగీత విద్వాన్ శ్రీ సూర్యనారాయణ భాగవతార్ శ్రావ్యంగా కొన్ని పద్యాలు ఆలపించారు.

చేనేత పరిశ్రమ పునర్వ్యవస్థీకరణకు కేరళప్రభుత్వ పథకం

కేంద్రానికి అందచేసినటు రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ ప్రకటన

క్విలన్, అక్టోబరు 22

సంప్రదాయక చేనేత పరిశ్రమను పునర్వ్యవస్థీకరించేందుకు కేరళ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒక పథకాన్ని అందచేసినట్లు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి వి థామస్ తెలియజేశారు ఇక్కడ గత సోమవారం పరిజమో సమితి చేనేత కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆ పథకానికి ఐదు సంవత్సరాల్లో రు 20 కోట్లు ఖర్చు కాగలదని చెప్పారు.

చేనేత పరిశ్రమ పునర్నిర్మాణానికి ప్రాతిపదికగా సమితి కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలనీ, ఆ పరిశ్రమ సంక్లిష్ట స్వభావాన్నిబట్టి అట్టి సమితి కేంద్రాల ఏర్పాటు ఎయోజనకరంగా వుంటుందనీ చెప్పారు.

ఈ సమస్యపై దేశంలో చేనేత పరిశ్రమ సమస్యల విదారణకు కేంద్రప్రభుత్వం నియమించిన శివరామన్ కమిషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అంగీకారానికి రాలేక పోయిందని చెప్పారు

చేనేత పరిశ్రమను గృహ పరిశ్రమగానే వుంచాలని కమిషన్ అభిప్రాయ పడిందనీ, అయితే రాష్ట్రప్రభుత్వం సమిష్టి కేంద్రాలుగా చేనేత పరిశ్రమను అభివృద్ధి చెయ్యాలని తద్వారానే ఆ పరిశ్రమకు పరిష్కారం లభిస్తుందని భావిస్తోందని థామస్ చెప్పారు.

రాష్ట్రంలో సంప్రదాయక చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న మార్కెటింగ్ యిబ్బందులను ప్రస్తావించి, కేరళప్రభుత్వం రు 25 కోట్లువిలువచేసే చేనేతఉత్పత్తులను కొనుగోలు చేస్తోందనీ, యింతవరకు జీడిపప్పు ఎగుమతి మార్కెటు లభిస్తూండగా, యీ సంవత్సరం రు 45 కోట్ల విలువచేసే జీడిపప్పు నిలువ వుండిపోయిందనీచెప్పారు

డ్రైనేజ్ సెస్సు

(1వ పేజీ తరువాయి)

లోకి వస్తుంది

వచ్చే సంవత్సరం రెండవ దశ కార్యక్రమాన్ని చేపట్టాలని, మొదటి దశ కార్యక్రమంతోబాటే, ఆ కార్యక్రమ కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలియజేశారు

అర్థికసెస్సుకు ప్రభుత్వ యోచన

హైదరాబాదు, అక్టోబరు 22

నక్కలవాగు, నల్లమడ కింద వున్న ఆయకట్టును డ్రైనేజి స్కీమ్‌లో కలిపే అర్థికసెస్సును ప్రభుత్వం తలపెడుతోంది

ఈ ప్రాంతాలు డ్రైనేజి స్కీమ్‌లో గానీ మిశ్రా కమిటి సిఫార్సులలోగాని లేవు ఈ ప్రాంతాలను డ్రైనేజి స్కీమ్‌లో కలపాలని ఆ భూముల ఆయకట్టుదార్లే ప్రభుత్వాన్ని కోరారు డ్రైనేజిసెస్ ప్రవేశపెట్టిన 1969 నుండీ మొత్తం సెస్సు చెలించేందుకు వారు సంసిద్ధత తెలిపారు.

నల్లమడకింద ఉన్న మొత్తం పథకానికి రు. 19 లక్షలు, నక్కలవాగుకింది పథకానికి రు. 35 లక్షలు ఖర్చవుతుంది

నల్లమడకింద ఎకరం అమలుజరిగితే గుంటూరుజిల్లాలో ని 5,500 ఎకరాలకు, ప్రకాశంజిల్లాలోని 4 500 ఎకరాలకు నీటి సౌకర్యం లభిస్తుంది. దీనివల్ల 30 వేల క్వింటాళ్ళ పంట వస్తుందని అంచనా.

జనపనార ఉత్పత్తి దేశాల ప్రయోజనాలరక్షణకు కృషి

న్యూఢిల్లీ, అక్టోబరు 22

నింతటిక్ సరుకుల పోటీనుండి జనపనార ఉత్పత్తిచేసే దేశాల ప్రయోజనాల రక్షణకు ప్రపంచ మార్కెటులో లాభసాటిగా ఎగుమతిచేందుకు జనపనార ఉత్పత్తి దేశాల అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకై రూపొందించిన ముసాయిదాకు తుదిరూపం యిచ్చేందుకు భారత - నేపాల్, బంగాదేశ్ ప్రతినిధులు రేపు యిక్కడ సమావేశమౌతారు. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

భారత ప్రతినిధివర్గానికి - శ్రీ యస్ జి. బోస్‌మల్లిక్ (వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి), నేపాలి ప్రతినిధివర్గానికి భారత్‌లో నేపాల్ రాయబారి కృష్ణబోమ్ మల్లా నాయకత్వం వహిస్తారు.

అరుగురు సభ్యులు గల బంగ్లాదేశ్ ప్రతినిధివర్గానికి ఫయజుద్దీన్ అహ్మద్ (ఆ దేశ జనపనార విభాగం కార్యదర్శి) నాయకత్వం వహిస్తారు.

కంప్యూటర్ సంగీతం

బెంగళూరు, అక్టోబర్ 22

సాంప్రదాయ భారతీయ సంగీతాన్ని ఉత్పత్తి చేయడం కంప్యూటర్లకు చాలా కష్టంగా ఉంది

అయితే సాధారణ సంగీతాలను వ్యాకరణం తప్పులు లేకుండా అవి ఉత్పత్తి చేయగలుగుతున్నాయి.

సంగీత శాస్త్రం"పై ఇక్కడ జరుగుతున్న వర్క్‌షాప్‌కు శ్రీమతి విద్యా రంగాచారి(బొంబాయి) సమర్పించిన "కంప్యూటర్లు భారతీయ సంగీతం"అనే పత్రంలో ఈ విషయం వెల్లడించారు.

కంప్యూటర్లవల్ల సంగీత సూత్రాలన్నిటిని కనుగొనవచ్చు. నూతనరాగాల సృష్టికి వాటిని వినియోగించవచ్చు అన్నారు. అయితే కంప్యూటర్ ద్వారా ఉత్పత్తిచేసిన భారతీయ సంగీతానికి కళా సౌందర్య సమస్య ఉత్పన్నమవుతుంది ఎందుకంటే ఇది ప్రధానంగా భక్తిగీతం సంక్లిష్టంకాని సంగీతాన్ని కంప్యూటర్ సునాయాసంగా ఉత్పత్తి చేయగలదు.

భిన్న తరహాలకుచెందిన విద్వాంసుల బాణీలను విశ్లేషించేందుకు కంప్యూటర్‌ను వినియోగించవచ్చు. దీనితో హిందూస్తానీ సంగీతంలోని వివిధ చరణాలను అధ్యయనం చేయవచ్చు పశ్చిమ సంగీత దిగ్గజాలు హాన్, మొజార్ట్, బీథోవెన్‌ల వయోలిన్ సొనాట్‌లను కంప్యూటర్లతో విశ్లేషించడం జరిగింది.

నృత్య ప్రక్రియల పోషణ

ప్రభుత్వానికి నటరాజ రామకృష్ణ విజ్ఞప్తి

హైద్రాబాదు, అక్టోబరు 22

కాలం మరుగున పడిపోతున్న వివిధ నృత్య ప్రక్రియలను పోషించి వాటికి తిరిగి జీవం పోయవలసిందిగా ప్రసిద్ధ నాట్యకళా వేత్త శ్రీ నటరాజ రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తంతి తపాలా శాఖ నృత్యభంగిమలతో ప్రచురించిన ప్రత్యేక తపాలా బిళ్ళల విడుదల సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా కోరారు.

ఆంధ్ర సరస్వతి పరిషత్ హాలులో నృత్య నికేతన్ అధ్యయన మొన్న జరిగిన ఈ సభలో కార్మిక మంత్రి శ్రీ అంజయ్య కొత్త తపాలా బిళ్ళను విడుదల చేశారు.

కూచిపూడి నృత్యానికి గుర్తింపు పాదింపచేందుకు శ్రీ రామకృష్ణ చేసిన సేవలను ఆయన ప్రశంసించారు

తపాలా సర్వీసుల డైరెక్టర్ శ్రీ ఎ. వి రావు ప్రసంగిస్తూ అక్టోబరులో దేశ నాయకుల చిత్రాలతో ప్రత్యేక తపాలా బిళ్ళలను వరుసగా ప్రచురించబోతున్నట్లు తెలిపారు.

1976 లో రాష్ట్రంలో భారీ స్థాయిలో "స్టాంప్ ఎగ్జిబిషన్" ఏర్పాటు చేయాలను కుంటున్నామన్నారు

అనిస్టెంటు డైరెక్టర్ శ్రీ కె. వి. శాస్త్రి మాటాడుతూ బహు వర్ణచిత్రాలలో వన్యమృగాలు, పుష్పాలు గిరిజనులు, తదితర విషయాలపై తపాలా బిళ్ళలు త్వరలో వెలువడితాయని చెప్పారు.

శ్రీ కె.ఆర్.కె. మోహన్ స్వాగతం చెప్పారు. హైద్రాబాద్ జి పి. ఓ పోస్టు మాస్టర్ శ్రీ కులకర్ణి వందన సమర్పణ చేశారు. (వి వి.)

బొంబాయి హైకోర్టుచే స్టే నిరాకరణ

బొంబాయి, అక్టోబరు 21

ప్రముఖ స్మగ్లింగ్ వ్యాపారి మునూ నారంగ్ ఆస్తి జప్తు చెయ్యడానికి బొంబాయి నగర చీఫ్ మేజిస్ట్రేటు జారీ చేసిన ఉత్తరవు అమలు జరపకుండా స్టే యివ్వడానికి బొంబాయి హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ జె. ఎల్. విమల్‌లాల్, శ్రీ బి. యం. సప్రే నేడు నిరాకరించారు.

నారంగ్ ప్రకటించిన బడిన పలాయితుడని చీఫ్ మేజిస్ట్రేటు ప్రకటించి, అతడి స్థిరాస్తులు జప్తుకు ఉత్తరువు చేశారు. అయితే నారంగ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డివిజన్ బెంచి దాఖలు చేసుకోడానికి అనుమతించింది

నూతిలో చల్లిన బ్లీచింగ్ పౌడరు వల్ల యిద్దరు మృతి

హైద్రాబాదు, అక్టోబరు 21

నూతిలో వున్న నక్కగొడుగు లను బయటకు తియ్యడానికి జరిగిన ప్రయత్నంలో రెండు ప్రాణాలు కలిసి మరో ఐదుగురికి ప్రాణాంతకమైన ఘటన వెలుగులోకి వచ్చింది.

ఈ దుర్ఘటన యీనెల 17న మురగుడి అనుచోట జరిగింది

మంచినీటి బావిలో కుక్కగొడుగులు మొలవడం చూచి కొందరు పెద్దలు మహమ్మదీయ అనే బాలుణి బకెట్టులో కూర్చోబెట్టి తాడు సహాయంతో నూతిలోదించి ఆ కుక్కగొడుగులను తీసివెయ్యమన్నారు ఆ బావి భూమినుండి 44 అడుగుల లోతున ఉన్నది.

నూతిలో దింపిన ఆ బాలుడు కొట్టిన కుక్కగొడుగులు తీసుకు వారాక్షణం పెద్దకేక వేసి స్పృహతప్పిపోయాడు. ఆ బాలుణ్ణి నూతిలో దింపిన రామయ్య అనే పెద్దమనిషి గాభరాపడి రక్షిని రక్షించడానికి తాను గూడా నూతిలోకి దిగాడు అయితే కొద్దిసేపట్లో తనకు కూడ స్పృహ తప్పడాన్ని గమనించి అతను కూడ పెద్ద కేక వేశాడు.

నూతి బయట నున్నవారు అది విని వొకరి వెనక వొకరు మనుగా కృష్ణమూర్తి, మహబూబ్ సాహెబ్, వీరన్న, నారాయణ రెడ్డి కూడ నూతిలో దిగి వారిని రక్షించబోయి తాము కూడ స్పృహ తప్పిపోయారు.

ఆ నూతిలో గ్రామస్తులు నీటి పరిశుభ్రం కోసం 'బ్లీచింగ్ పౌడరు' జల్లినట్లు తెలిసింది. అందువల్లనే నూతిలో దిగినవారు పూపిరాడక మోహం తిరిగి స్పృహ కోల్పోవడం జరిగిందింది.

తరువాత అదికారులు పోలీసులు, ఆర్ డి ఓ, మెడికల్ ఆఫీసరువచ్చి నూతిలోవున్న వారిని రక్షించేందుకు బృహత్ యత్నాలు ప్రారంభించారు.

వారు కొన్ని టేబుల్ ఫ్యాన్లను శాశ్వ సహాయంతో నూతిలో దింపి పరిశుభ్రమయిన గాలిని నూతిలోకి పంపారు. విద్యుత్ లైట్లనుకూడ నూతిలో దించారు.

అయితే ఇంతలోనే మొదట నూతిలో దిగిన బాలుడు రక్షి తరువాత రక్షించడానికి దిగిన నారాయణరెడ్డి నూతిలోనే ప్రాణాలు విడిచారు.

వారి భౌతిక దేహాలను మాత్రం బయటకు తీశారు మిగిలినవారు చికిత్స పొందుతూ కోలుకొంటున్నారు.

గుడిసెపై లారీపోగా ముగ్గురు మృతి

ఆలేప్పీ, అక్టోబరు 21

నేటి ఉదయం యిక్కడ నిండు లారీ ఒకటి గుడిసెపై బోగా ముగ్గురు పిల్లలు అక్కడి కక్కడే మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు

గుడిసె, ప్రక్కనున్న మరో పాపు నేల మట్టమయ్యాయి. చనిపోయిన వారు, గాయపడ్డవారు ఒకే కుటుంబానికి చెందినవారు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌కు హైద్రాబాద్‌లోశాఖ

హైదరాబాద్, అక్టోబరు 21

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌కు హైద్రాబాదులో శాఖని ఏర్పాటుచేసుకున్నారు ఈ నెల 15 న ఆంధ్రా బ్యాంకు ఆధ్వర్యాన జరిగిన సమావేశానికి రాష్ట్రమంతటా వున్న బ్యాంకుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఆంధ్రాబ్యాంకు చైర్మన్ శ్రీ కె నారాయణ్ అధ్యక్షత వహించారు

రాష్ట్రంలో వున్న బ్యాంకులకు సంబంధించిన నిర్వాహణలను సాంకేతికంగా, న్యాయ సంబంధంగా ఎదుర్కొనే ఉమ్మడి సమస్యలను చర్చించి పరిష్కారానికి కృషి జేసేందుకు యీ వేదికను ఏర్పాటుచేసుకున్నారు

ఆంధ్రా బ్యాంకు చైర్మన్ శ్రీ నారాయణ్ గౌరవాధ్యక్షులుగా, బరోడా బ్యాంకు మేనేజరు శ్రీ వై. వి రావు గౌరవ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిండికేట్ బ్యాంకు, దీనా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, విజయాబ్యాంకులప్రతినిధులు స్థానిక కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు

సభలు-సమావేశాలు

కంకిపాడు బ్లాకు వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం అక్టోబరు 24 తేదీ కంకిపాడులో జరుగుతుంది.

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదల ఉద్యమం

విజయవాడలో మూడు రోజుల్లో 347 విశాలాంధ్ర చందాదార్లు

విజయవాడ అక్టోబరు 22

గత మూడురోజుల్లో విజయవాడ పట్టణంలో విశాలాంధ్ర సర్క్యులేషన్ ఉద్యమం ఉధృతమైంది. గతంలో చేర్పించిన 290 చందాదార్లుగాక మూడురోజుల్లో వివిధ దశలు మొత్తం 347 చందాదార్లను చేర్పించాయి

ఇందులో 88 సం॥ 60 అర్ధ సం॥ 111 మూడుమాసాలు 88, ఒకమాసం చందాలున్నాయి. దీనితోపాటు 10న్యూఏజ్ చందాలను కూడా చేర్పించారు.

పట్టణ సమితి దశం, 19 20 తేదీలలో ఏలూరు రోడ్, ప్రకాశం రోడ్, పీపిల్స్ రోడ్ సెంటర్లలో 32 సం॥ 39 అర్ధ సం॥ 85 మూడు మాసాలు, 46 ఒక మాసం చందాదార్లను చేర్పించింది ప్రదేశ్ సమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీ దాపరి నాగభూషణరావు, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు, పట్టణ సమితి సహాయ కార్యదర్శి శ్రీ లంకా గోవిందరాజులు, స్టేట్‌బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీపి.వి రాజు, పట్టణ సమితి కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కాట్రగడ్డ వెంకటనారాయణ, బెల్లపు శ్రీరాములు, పి. సుబ్బారావు, చలసాని రాధాకృష్ణ, మాలెంపాటి ఉదయభాస్కరరావు, గుంటి వెంకయ్య, గండు వాండు రంగారావు, సమితి సభ్యులు శ్రీయుతులు వేమూరి నాగేశ్వరరావు, జె.పి.ఆర్. చౌదరి, గోసుల గంగిలు, పి సన్యాసిరావు గిజ్జెల కొండ నాగేశ్వరరావు, కె. సుబ్బరాజు (సమితి సభ్యులు) యం. రామమోహనరావు, వై. గోపాలకృష్ణయ్య, యస్. జగపతిరాజు పారీ ముఖ్యకార్యకర్తలు కె. రామినీడు, కోనేరు చెన్నకేశవరావు, సిగిరిశెట్టి రాములు, మల్లీడు సుబ్బారావు, మోటూరి వెంకటేశ్వరరావు, షేక్ బాబు జె సుబ్బారావు పి. నారయ్య టి వి. సత్యనారాయణ, పి. వి రత్నరాజు, టి జె శ్రీనివాసరావు, యన్. వి. రాఘవయ్య యన్ బాబూరావు, ఎ. రామారావు, లంకా సాంబశివరావు కె రాంబాబు, షేక్ బాషా బి హనుమంతరావు జాకబ్, కె బాబూరావు, బొమ్మసాని నారాయణరావు, బొమ్మసాని విష్ణు, నాంచారయ్య, సింగరయ్య యం శివమోహన్, యం. పుల్లయ్య పెద్దూరి అప్పారావు వగైరా 60 మంది యీ మూడు రోజుల ముమ్మర కార్యక్రమములో పాల్గొన్నారు

19 వ తేదీన ప్రకాశ్ నగర్ దశం 15 సం॥, 10 అర్ధ సం॥, 3 మూడుమాసాల చందాదారులను చేర్పించింది,

మాచవరం దశం 10 సం॥, 4 అర్ధ సం॥, 7 మూడు మాసాల చందాదార్లను చేర్పించింది. కార్యక్రమం కొనసాగుతోంది.

ఏడిద గ్రామపంచాయతీ మద్దతు

ఏడిద, అక్టోబరు 22

తూర్పు గోదావరి జిల్లా అలమూరు తాలూకా ఏడిద గ్రామ పంచాయితీ అత్యవసర సమావేశం సర్పంచి శ్రీ గొడవర్తి సత్యనారాయణగారి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

పంచాయతీ కార్యనిర్వహణాధికారి (శ్రీ ముల్లంగి సత్తిరెడ్డి ఎజెండా అంశాలను సమావేశమునకు సమర్పించారు.

హరిజన గిరిజన, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికై భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించిన ఇరవై సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలుకు ఏడిద గ్రామ పంచాయతీ సంపూర్ణ సహకారాన్ని, మద్దతునూ తెల్పుతూ ఏకగ్రీవంగా తీర్మానించియున్నారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, అక్టోబరు 22

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 21-10-75నాటి బోర్డరలు. (క్వింటాల్‌నకు సంచి బస్తాలు పన్నులు మినహా)

ధాన్యం

	మచూరి	అక్కుళ్ళు
విజయవాడ	120.00	100-00

బియ్యం

విజయవాడ	189-00	158-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	170-00	200-00
రాజమండ్రి	160 00	200-00
గుంటూరు	172-00	200-00

	పెసలు	శనగలు
విజయవాడ	140-00	205-00
రాజమండ్రి	165-00	—
గుంటూరు	140-00	197-00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	720-00
నంద్యాల	266-75	650-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	278.00	268 00
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

విజయవాడ	435-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	254 00	228-00
కడప	204 75	2 2-71

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	1580-00	1500 00

ప్రత్తి

	పారం	లక్ష్మి
ఆదోని	—	—
పామర్రు	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	200-00	165 00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	660-00	750-00
పాలకొల్లు	600-00	400-00

రేడియో

శుక్రవారం అక్టోబరు 24

శక 1897 కార్తీక 8

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6-00 వందే మాతరం, 6-10 భక్తి రంజని: యాదగిరి స్తుతి, వీరభద్రమూర్తి, నారాయణరెడ్డి కృతులు; 7-15 గాంధీ మార్గం; 7-25 చిత్రసీమ: చిరంజీవులు, ముత్యాలముగ్గు, జరిగిన కథ. కానిసేబుల్ కూతురు. 7-45 సంగీత సుధ: కె పి. అరుణాచలం; నాదస్వరం; 8-20 కర్ణాటక సంగీతం; 11.45 ప్రాథమికోన్నత పాఠశాలలకు: 1 10 చిత్రసీమ. వెలుగునీడలు, నిరసంవదలు, సుఖదుఃఖాలు; 2-10 హైస్కూళ్ళకు; 2-30 "డా. జె పి. బోస్టు" (తెలుగు) (దూరదర్శనిద్వారా కూడా ప్రసారము); 5-30 విజయవాడ వలె; 8-00 'యు. ఎన్. డే'; 8-30 లలిత సంగీతం; పి వి. సాయిబాబా; 8-45 రూపకం; 9-30 దక్షిణప్రాంత సంగీతసభ; 10.30 వాణీ వీణ సూవన, ప్రసార సమాప్తి.

విజయవాడ

6-00 వందేమాతరం, సుప్రభాతం. ప్రసార విశేషాలు: 6-05 భక్తిరంజని. దేశభక్తి గేయం, దేవీస్తుతి, నాతియాకలాం; 7-15 గాంధీ మార్గం; 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు

పార్లమెంటు అధికారంపై 15 రోజుల విచారణ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకుగల అధికారంపై సుప్రీంకోర్టు విచారణ 15 వరకు జరగవచ్చునని ప్రస్తుత అంచనాలు తెలియచేస్తున్నాయి.

నవంబరు 10 నుండి రెండు అంశాలపై కోర్టు విచారణను వింటూ నిన్న సుప్రీంకోర్టు బెంచి ఉత్తర్వు చేసింది. ఆ రెండు అంశాలు (1) కేశవనందా భారతి కేసులో పేర్కొన్న విధంగా రాజ్యాంగ మౌలిక స్వభావ సూత్రీకరణ ఫలితంగా రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకు గల అధికారం పరిమితం చేయబడుతుందా? (2) బ్యాంకుల జాతీయకరణ కేసును సరిగా నిర్ణయించడం జరిగిందా?

ప్రధాన న్యాయమూర్తితో కలిసి సుప్రీంకోర్టులో ప్రస్తుతం 14 మంది న్యాయమూర్తులున్నారు, మరో 2 ఖాళీలున్నాయి. విచారణ ప్రారంభంలోగా యీ రెండుఖాళీలను పూర్తి చేయబడుతుంది. లేనట్లయితే పదమూడు లేక అర్హతకుమించిన సభ్యులలో బెంచి ఏర్పాటు చేసేందుకుగాను పదవి విరమణ చేసిన న్యాయమూర్తుల సహాయాన్ని ప్రధాన న్యాయమూర్తి రాజ్యాంగం ప్రకారం తీసుకోవచ్చును.

కేశవానంద భారతి కేసులో 13 మంది సభ్యులు 1973 ఏప్రిల్ 24 న తీర్పు నిచ్చింది. 11 మంది న్యాయమూర్తులతీర్పు 1002 పేజీలున్నది.

అప్పటి 13 మంది న్యాయమూర్తులు లెక్కించిలోవున్న వారిలో యిప్పుడు ఐదుగురు మాత్రమే సుప్రీంకోర్టులో వున్నారు. వారు ప్రధానన్యాయమూర్తి శ్రీ రే, న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసయ్యమూర్తి బేగ్, న్యాయమూర్తి శ్రీ సుందర్జీ, న్యాయమూర్తి చంద్రచూడ్.

కేశవానంద భారతి కేసులో అరుగురు న్యాయమూర్తులు పార్లమెంట్ అధికారానికి కొన్ని పరిమితులు పెటటంద్వారా అరికట్టవాదని చెప్పారు. మరో అరుగురు న్యాయమూర్తులు ప్రాథమిక హక్కులలో ముఖ్యమైన వాటితో పాటు రాజ్యాంగం యొక్క మౌలికాంశాలను లేక స్వభావాన్ని సవరణ ద్వారా తీసివేయరాదన్నారు. 13 వ న్యాయమూర్తి అయిన శ్రీ ఖన్నా తమ తీర్పులో పార్లమెంట్ రాజ్యాంగ సవరణ అధికారంలో రాజ్యాంగాన్ని రద్దుచేసే లేక మౌలిక స్వభావాన్ని మార్చే అధికారంలేదని చెప్పారు

అసెంబ్లీ కార్యక్రమాల నిర్వహణకు స్టాండింగ్ కమిటీలు

తిరువనంతపురం, అక్టోబరు 21

శాసనసభ కార్యకలాపాల నిర్వహణకు స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయటంతో సహా కేరళ శాసనసభ స్పీకర్ శ్రీ ఆర్. యస్. ఉన్నికృష్ణ ప్రతిపాదనలు చేశారు.

శాసనసభ స్పీకరే బాధ్యతలను కూడా ఆయనే నిర్వహిస్తున్నారు.

కేరళ శాసనసభ 10 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన రాష్ట్ర శాసన సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

రాష్ట్ర సచివాలయంలోని దర్బారు హాలులో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్, ఇతరమంత్రులు హాజరయ్యారు.

డిప్యూటీ స్పీకర్ చేసిన ప్రతిపాదనలను సమావేశంలో ఎలుపురు సభ్యులు బలపరిచారు శాసనసభ కార్యకలాపాల నిర్వహణ విధానాన్ని సంస్కరించవలసిన అవసరముందని సమావేశంలో ప్రసంగించిన సభ్యులందరూ అన్నారు.

ఈ ప్రతిపాదనలపట ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ హర్షం వ్యక్తం చేస్తూ వీటిని ఇంకా పరిశీలించాలన్నారు

శాసనసభ కార్యకలాపాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత విధానాలు సాంకేతిక అంశాల ప్రాతిపదికపై వున్నాని. విధానాలను సరి యిలా చేటప్పుడు ఇతర దేశాలను పూర్తిగా అనుకరించవలసిన ఎనిలేదు. ఇతర దేశాల విధానాలలో మంచివని మనం భావించిన కొన్నిటిని అనుకరించవచ్చు అని ఆయనన్నారు

శ్రీ ఉన్ని తన ప్రసంగంలో రాజ్యాంగం క్రింద విధానాలకు సంబంధించిన నిబంధనలను సవరించే అధికారం శాసనసభకుందని అన్నారు

శాసనసభ నిర్వహణను సంస్కరించటానికి సంబంధించి అనేక ప్రతిపాదనలు వచ్చాయి అసెంబ్లీ కార్యక్రమాలలో ఎన్నికైన సభ్యులు పరిధి సమ్మగవంతంగా వాగ్దానెటటుగా మసలుచానం వుండాలనేది ప్రధాన లక్ష్యం. "కమిటీ వద్దటి"ని ప్రవేశపెట్టాలన్నదే ఇప్పటి ప్రతిపాదనలలో ముఖ్యమైనది ప్రతి మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు కమిటీలను నెలకొల్పాలి. ఈ కమిటీలలో శాసనసభలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం యివ్వాలి అని ఆయనన్నారు.

మైనారిటీల కమిషన్ ఏర్పాటుకై విజ్ఞప్తి

బెంగుళూరు, అక్టోబర్ 21

మైనారిటి తెగలకు చెందినవారు ఎదుర్కొంటున్న నిర్దిష్ట సమస్యలకు విస్తృతపరిష్కారాలను కనుగొనేందుకు మైనారిటీల కమిషన్‌ను నెలకొల్పవలసిందిగా నేడిక్కడ జరిగిన రాష్ట్రస్థాయి మైనారిటీల సదస్సు కర్నాటక ప్రభుత్వాన్ని కోరింది

కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీల విభాగం ఈ సదస్సును ఏర్పాటు చేసింది. సాంఘికంగా, ఆర్థికంగా ఉన్నత తెగల వారితో సమాన స్థాయిని మైనారిటీలకు కల్పించేందుకు ఈ కమిషన్ ప్రధానంగా కృషి చేయాలని సదస్సు ఒక తీర్మానంలో పేర్కొంది.

మహాసభను ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ప్రారంభిస్తూ, సాంఘిక, ఆర్థిక లక్ష్యాల సాధనకు కాంగ్రెస్‌పార్టీ వెనుకటి నుండి కావలసిందిగా మైనారిటీల వారిని కోరారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన పి సి.సి. అధ్యక్షులు శ్రీ కె హెచ్. పాటిల్ ప్రసంగిస్తూ, సమాజంలోని బలహీనవర్గాల వారి పరిస్థితిని మెరుగుపరచేందుకు కాంగ్రెస్ పార్టీ అనుక్షణంలో వుందన్నారు.

పార్టీ స్థాయిలోకూడా మైనారిటి కమిషన్ యేర్పాటు చేయవలసిందిగా సదస్సు పి. సి. సి అధ్యక్షుణ్ణి కోరింది. ఈ కమిషన్ విద్యా దిక ప్రాతిపదికపై అధికార కమిషన్ వలె చేయాలని సదస్సు కోరింది.

వక్ఫ్‌బోర్డును ఏర్పరచవలసిందిగాను, ఉర్దూ అకాడమిని స్థాపించి బెంగుళూరులో ఉర్దూ హాలును నెలకొల్పవలసిందిగా కూడా సదస్సు కోరింది.

కర్నాటకకు గోదావరి ఒప్పందం నకలు

బెంగుళూరు, అక్టోబరు 21

గోదావరి నదీ జలాలపై ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య కుదిరిన ఒప్పందం ప్రతి కర్నాటక ప్రభుత్వానికి నేడు అందింది.

ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఇంజనీరింగ్, ఇరిగేషన్ నిపుణులు అధ్యయనం చేస్తారని అధికార ప్రతినిధి విలేకరులకు చెప్పారు.

గోదావరి జలాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ కర్నాటక ముఖ్యమంత్రుల మధ్య కూడ ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య ఒప్పందం జరిగింది.

గోదావరి ట్రిబ్యునల్ వరిధి వెలువల సమస్యను పరిష్కరించేందుకు కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి

బానిస పద్ధతి రద్దుకు కేంద్రంచే ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 21

దేశమంతటా కట్టు బానిస విధానాన్ని రద్దుచేస్తూ త్వరలో ఆర్డినెన్సు జారీచేయాలని కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

దేశమంతటా ఒకే విధంగా చట్టం వుండేటట్లు చేసేందుకుగాను ఆర్డినెన్సు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది.ఇప్పటికే కొన్నిరాష్ట్రాలుకట్టుబానిసవిధానాన్నిరద్దుచేస్తూ చర్యలు తీసుకున్నాయి. వీటి స్థానంలో కేంద్ర ఆర్డినెన్సు వుంటుంది.

ఈ అంశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క అధికార పరిధిలో వున్నందున శాసనంచేసే అధికారం కేంద్రానికి వున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

మొత్తం 22 రాష్ట్రాలు కుగాను 17 రాష్ట్రాలలో ఏదోఒక రూపంలో కట్టుబానిసవిధానం వున్నదని యీ వర్గాలు అన్నాయి. ప్రధాన మంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమంలోని అంశాలలో కట్టుబానిస విధానం రద్దు ఒకటి.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, బీహార్, పూర్వ రాష్ట్రాలు, కర్నాటకలలో యీ పద్ధతిని రద్దు చేస్తూ ఆర్డినెన్సులు జారీచేశాయి.

కార్మికుల కుటుంబ పెన్షన్ పథకం సవరణ

కేంద్ర కార్మికమంత్రి రఘునాథరెడ్డి వెలడి

న్యూఢిల్లీ, అక్టోబరు 21

సమ్మె, లాకౌట్‌వల్ల ఒక పరిశ్రమ కాలికంగా మూతపడిన లేదా వేతనం పొందని పెద్దవంటి వరిగణనలోకి రాని సర్వీసు కాలంలో మరణించిన వారికి కూడా ఉద్యోగుల కుటుంబ పెన్షన్ పథకం వర్తింపజేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుంది

కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి రఘునాథరెడ్డి తన మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంట్ సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో పై విషయం తెలియచేశారు.

కార్మిక వివాదాల పరిష్కారానికి అత్యవసర జిల్లా కమిటీల ఏర్పాటు, పారిశ్రామిక వివాదాలలో నిర్బంధ మధ్యవర్తిత్వ అవసరం లేదని అయన చెప్పారు. ఒక కార్మికుడు తొలగింపబడినపుడు లేదా రిట్రెంచి చేయబడినపుడు వ్యక్తిగతంగా పారిశ్రామిక ట్రిబ్యునలకు వెళ్ళటాన్ని అనుమతించాలని సభ్యులు కోరారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి,ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, గోవా,డామన్ దయ్యూ,మేఘాలయా, త్రిపుర, కేరళ,మధ్యప్రదేశ్,హర్యానా ఢిల్లీ, హిమాచల ప్రదేశ్, పుదుచ్చేరి, బీహార్ ప్రభుత్వాలు వేతనాలను ఫునర్వ్యవస్థీకరించటంగాని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రకటించటంగాని జరిగినట్లు సమాచారమందిందని తెలిపారు.

ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్నందుకుగాను కార్మికులను ఇబ్బందులకు గురిచేయటంపై, సభ్యుల ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏ రాష్ట్రంలోనూ న్యాయమైన ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్న కార్మికులను ఇబ్బందులకు గురిచేయటాన్ని అనుమతించబోమని ఆయన పునరుద్ఘాటించారు.

తంతి-తపాలా శాఖ ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ అక్టోబరు 21

సెప్టెంబరుతో ముగిసిన వస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ అర్థ భాగంలో తంతి-తపాలా శాఖకు అదనంగా రు. 30 కోట్ల ఆదాయం వచ్చింది

మొదటి మూడు నెలలతో పోల్చితే తర్వాత మూడు నెలల కాలంలో ఆదాయం రంగంలో రు 3 కోట్లు; టెలికమ్యూనికేషన్ల రంగంలో రు. 28 కోట్లు యీ ఆదాయం పెరిగింది.

ఈ విషయాన్ని పార్లమెంటు సంప్రతింపుల కమిటీ సమావేశంలో కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ యస్. డి శర్మ అందచేశారు.

కిసింగర్‌తో మావో ఆకస్మిక చర్చలు

పెకింగ్ అక్టోబరు 21

చైనా అధ్యక్షులు మావోసేటుంగ్ యీ రోజు ఆకస్మికంగా అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్‌ను పిలిపించి చర్చలు జరిపారు.

సోవియట్ యూనియన్‌తో అనుసరించే వైరుధ్య విధానం ప్రమాదాలను గురించి యీ చర్చల సందర్భంగా మావో హెచ్చరించినట్లు దౌత్యవర్గాలు తెలిపాయి.

పశ్చిమ యూరప్‌లోను, ఆసియాలోను కేంద్ర సంస్థల నష్టాలు లేనట్లయితే కేంద్ర సంస్థల లాభాలు రు. 300 కోట్లకు మించి వుండుండి. మూసివేయబడిన 100 ప్రైవేట్ జాతీయీకరణలను నిర్వహిస్తున్న జాతీ కార్పొరేషన్ 1974-75 లో రు. 50 కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్నది. బొగ్గు గనుల సంస్థ నష్టంకూడ దాదాపు యింతేవున్నది. ఇటీవల బొగ్గు ధరలు పెంచినందువల్ల యీ సంస్థలో కొంత తగ్గవచ్చును

రాబీలో రు. 50 కోట్ల వ్యవసాయ రుణాలు

మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

కర్నూలు, అక్టోబరు 21

రాయలసీమ రాబీసీజన్‌లో వ్యవసాయ ఉత్పత్తి పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం రు 40 కోట్ల మేరకు ఋణ సౌకర్యం కల్పిస్తుందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీజె చొక్కారావు తెలిపారు

ఇక్కడకు 35 కిలో మీటర్ల దూరంలోగల మహబూబ్‌నగర్ జిల్లాలోని శాంతి నగరి వద్ద స్టేట్‌బ్యాంకు వ్యవసాయాభివృద్ధి బ్రాంచిని ప్రారంభిస్తూ యీ విషయాన్ని తెలిపారు.

ప్రస్తుతం ముగిసిన ఖరీఫ్ సీజన్‌లో రు. 60 కోట్ల వరకు రాష్ట్రప్రభుత్వం ఋణ సౌకర్యం కల్పించిందన్నారు.

రేపటం 15 కిలోమీటర్ల దూరంలోనే అందుబాటులో వుండేటట్లును మరిన్ని వ్యవసాయ బ్రాంచీలను స్టేట్‌బ్యాంకు ప్రారంభించాలని శ్రీ చొక్కారావు. కోరారు.

వ్యవసాయరంగం సమగ్ర అభివృద్ధికి గాను వాడి, కొళ్ళ పరిశ్రమలను రైతులు చేపట్టాలని శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కురిసిన భారీవర్షాలవల్ల ఏర్పడిన యిబ్బందులు ప్రభుత్వానికి తెలుసునని, ప్రభుత్వం తగు సహాయం చేస్తుందని హామీ యిచ్చాడు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు యింకా పడిపోకుండా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

స్టేట్‌బ్యాంక్ హైద్రాబాద్ సర్కిల్ మేనేజరు శ్రీ యస్. పి. నగర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 జిల్లాలలో స్టేట్ బ్యాంక్ వ్యవసాయాభివృద్ధి బ్రాంచీలను ఏర్పాటు చేసిందన్నారు

ఇప్పటివరకు ప్రత్యక్ష, పరోక్ష రూపాలలో మొత్తం 1 32 లక్షలమంది రైతులకు స్టేట్‌బ్యాంక్ రు. 28 కోట్ల మేరకు రుణాలిచ్చిందన్నారు

ప్రభుత్వ సంస్థలకు రు. 8కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 21

కేంద్ర ప్రభుత్వ రంగసంస్థల వార్షిక అమ్మకాల ఆదాయం 1974 75 లో రు. 8 వేల కోట్లకుచేరుకోవచ్చునని, సన్నాలు మినహాయించితే లాభాలు రు. 300 కోట్లు వుండవచ్చునని అంచనావేయటం జరిగింది.

1973-74 సంవత్సరంలో అమ్మకాలు రు 68.0 కోట్లువుండగా లాభాలు రు. 1 50 కోట్ల వరకు మాత్రమే వున్నాయి.

ప్రభుత్వరంగ సంస్థలలో ఉత్పత్తిపెరిగే ప్రస్తుత ధోరణి కొనసాగినట్లయితే 1975-76 సంవత్సరంలో అమ్మకాలు రు. 10 వేల కోట్లను దాటిపోవచ్చునని భావిస్తున్నారు.

ఈ లెక్కలుఅంతరాల నుండి భీమాసంస్థలను, బ్యాంకులను, రైల్వేలను, తంతి, తపాలాశాఖను, రక్షణ సంస్థలను మినహాయించటం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ కింద గల అనేక సంస్థలను కూడా చేర్చలేదు. వీటన్నిటికి కూడా చేర్చినట్లయితే మొత్తం ప్రభుత్వరంగ వార్షికాదాయం చాలా ఎక్కువగా వుంటుంది.

కొన్ని ప్రభుత్వరంగ పరిశ్రమల రోజువారి ఆదాయం చాలా ఎక్కువగా వుంది. ఉదాహరణకు భారత్ ఎలక్ట్రికల్స్ రోజువారి ఆదాయం కోటి రూపాయలు. ఈ సంస్థ కార్మిక బడ్జెట్ కొన్ని రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కన్నా చాలా ఎక్కువగా వుంటుంది. ఆటియు జాతీ కార్పొరేషన్, బొగ్గుగనుల సంస్థల నష్టాలు లేనట్లయితే కేంద్ర సంస్థల లాభాలు రు. 300 కోట్లకు మించి వుండుండి. మూసివేయబడిన 100 ప్రైవేట్ జాతీయీకరణలను నిర్వహిస్తున్న జాతీ కార్పొరేషన్ 1974-75 లో రు. 50 కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్నది. బొగ్గు గనుల సంస్థ నష్టంకూడ దాదాపు యింతేవున్నది. ఇటీవల బొగ్గు ధరలు పెంచినందువల్ల యీ సంస్థలో కొంత తగ్గవచ్చును

గుప్తధనంపై ఐచ్ఛిక సమాచారం

ఇంతవరకు ఎవరూ తెలియచేయనివైనం

కలకత్తా, అక్టోబరు 21

అక్టోబరు 8 వ తేదీన నూతన పథకాన్ని ప్రభుత్వం ప్రకటించినప్పటికి కలకత్తాలోగుప్తధనానికి సంబంధించిన సమాచారాన్ని ఐచ్ఛికంగా ఇంతవరకు ఎవరూ తెలియచేయలేదు.

ఐచ్ఛికంగా ఈ సమాచారాన్ని అందచేయటానికి సంబంధించిన 50 ఫారాలు తీసుకవెళ్ళారని, అయితే ఇంతవరకుఒక్కరు కూడా ఈ సమాచారాన్ని తెలియచేయలేదని అదాయపు పన్ను శాఖ అధికారి ఒకరు తెలిపారు.

జనరల్ ఫ్రాంకో పరిస్థితి విషమం

మాడ్రిడ్, అక్టోబరు 21

గుండెపోటుకు గురైన స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పరిస్థితి విషమంగా వున్నదని ప్రభుత్వ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

82 సంవత్సరాల ఫ్రాంకో అధికారాన్ని తన వారసుడు డ్రెస్‌లాయన్ కార్లస్ డిబోర్బన్‌కు అప్పగించవచ్చునని భావిస్తున్నారు.

మద్రాసు హైకోర్టు తీర్పుపై కల్యాణసుందరం అప్పీలు

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పిర్యాదు మేరకు కోర్టు ధిక్కరణ నేరంపై "తీవ్ర హెచ్చరిక" చేస్తూ మద్రాసు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ తమిళ వారపత్రిక సంపాదకులు, పబ్లిషర్ అయిన శ్రీకల్యాణసుందరం (యం.పి.) దాఖలుచేసిన అప్పీలును సుప్రీంకోర్టు నేడు అనుమతించింది

శ్రీ కల్యాణ సుందరంపై 1972 లో శ్రీ కరుణానిధి వేసిన దావాపై కోర్టులో విచారణ జరుగుతుండగా అందుకు సంబంధించిన కార్టూన్, వార్తను ప్రచురించటం ద్వారా శ్రీ కల్యాణసుందరం కోర్టు ధిక్కరణకు పాల్పడ్డాడని రాష్ట్ర హైకోర్టు 1974 జనవరిలో ఒక ఉత్తర్వు జారీచేసింది.

కర్నూలువద్ద ప్రయాణీకుల దోపిడి

హైద్రాబాద్, అక్టోబరు 21

హైద్రాబాద్ - బెంగుళూరు రహదారి మార్గంలో కర్నూలు సమీపాన ఒకప్రైవేటు కారులో ప్రయాణిస్తున్న వారిమండి గత రాత్రి కొందరు దుండగులు రు. 10980 విలువగల నగదును బంగారు ఆభరణాలను దోచుకున్నట్లు నేడిక్కడ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి కందిన సమాచారం తెలిపింది.

కారులో ప్రయాణిస్తున్న వారిలో యిద్దరు మహిళలు కూడా వున్నారు

ఈ ప్రయాణీకులు అనంతపురం నుండి కారులో హైదరాబాదువస్తున్నారు. బస్టయిన టైరును చూడుటకునేందుకు కారును ఆపటం జరిగింది. మునగలపాడు గ్రామానికిచెందిన నిక్షికరి నేరస్తులు అని భావించబడుతున్న 20 మంది కర్రలు, రాళ్ళతో దాడిచేసి ప్రయాణీకుల వద్దగల నగదు, ఆభరణాలను బలవంతంగా ఎత్తుకపోయారు.

దుండగులతో జరిగిన ఘర్షణలో కారు డ్రైవరుకు కత్తిపోట్లు తగిలినట్లు ఆ సమాచారం తెలిపింది.

మధ్యప్రదేశ్‌లో 1900 మంది తొలగింపు

భోపాల్, అక్టోబర్ 21

మధ్యప్రదేశ్‌లో అవినీతికర, అసమర్థ ఉద్యోగుల తొలగింపు కార్యక్రమంలో భాగంగా వివిధ స్థాయిలలో ఇప్పటివరకు 1900 మందిని నిర్బంధంగా పదవి నుండి విరమింపచేయటం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ పి.సి సేథీ తెలిపారు.

గత రెండు రోజులలోనే 650 మంది ఉద్యోగులను తొలగించడం జరిగింది.

సహకార సంఘాల రాష్ట్రస్థాయి పదవులను ప్రారంభిస్తూ 55 సంవత్సరాల వయస్సు నిండినవారినే ప్రస్తుతం నిర్బంధ పదవీ విరమణలను పరిమితం చేయడం జరిగిందన్నారు. ఈ విషయం నుండి యితరులు గుణపాఠాలు నేర్చుకొనట్లయితే అవసరమైన చట్టబద్ధమైన సవరణలు చేసి యితర ఉద్యోగులకు కూడా నిర్బంధ పదవీ విరమణను వర్తింపచేయటం జరుగుతుందన్నారు.

గోలాన్ హైట్స్‌లో ఘర్షణలు

డమాస్కస్, అక్టోబరు 21

సైన్యాల ఉపసంహరణ ఒప్పందం తర్వాత మొదటిసారిగా గోలాన్‌హైట్స్‌లో సిరియా, ఇజ్రాయిల్ సైన్యాల మధ్య నేడు ఘర్షణ జరిగిందని సిరియా దినపత్రికలు తెలియచేశాయి

కేరళలో లే ఆఫ్‌ల స్వస్తికి త్రైపాక్షిక కమిటీ నిర్ణయం

తిరువనంతపురం, అక్టోబరు 20

పరిశ్రమలలో ఏకపక్షంగా లే అఫ్‌లు, లాకౌట్‌లు, రిట్రెంచ్‌మెంట్‌లు జేకమూతలు వుండరాదని పారిశ్రామిక సంబంధాలపై రాష్ట్రస్థాయి త్రైపాక్షిక కమిటీ నిర్ణయించింది.

రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన యీ కమిటీ నిన్న మొదటిసారిగా సమావేశమై బకాయిల మేరకు సవరణ ఉద్యమం మొదలయినవి వుండరాదని నిర్ణయించింది. ఈ కమిటీ అధ్యక్షులైన కార్మికశాఖమంత్రి వక్కం పురుషోత్తమన్ సమావేశానికిఅధ్యక్షత వహించారు పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి థామస్ కూడా పాల్గొన్నారు.

యంత్రాలు చెడిపోవటంతదితర అత్యవసర కారణాలపై లేఅఫ్‌లు తప్పని అవసరమైన పరిస్థితిలో ఆ సమస్యను పర్యవేక్షక కమిటీకి నివేదించాలని నిర్ణయించారు కార్మిక, పరిశ్రమల మంత్రులు కార్యదర్శులు యీ కమిటీ అనమవ్యలపై వారం రోజులలో నిర్ణయం చేస్తుంది.

పర్యవేక్షక కమిటీ నిర్ణయం చేసేవరకు కార్మికులను పనిలోనేవుంచాలి.

మేనేజ్‌మెంట్లకు న్యాయమైన సమస్యలుంటే వాటిని ప్రభుత్వానికి నివేదించవచ్చునని కార్మికమంత్రి శ్రీ పురుషోత్తమన్ అన్నారు.

ఏడురోజుల పనివారం ప్రతిపాదనపై చర్చించేందుకు నవంబర్ ఏడవతేదీన తిరిగి కమిటీ సమావేశమవుతుందని శ్రీ పురుషోత్తమన్ అన్నారు. వారంలో ఏడురోజులపాటు కార్మికులను పనిచేయవలసిందిగా కోరడం జరుగుతుందనుకోవటం పూర్తిగా పొరపాటు అని తెలిపారు. ఉపాధి అవకాశాలు, ఉత్పత్తిని పెంచేందుకు ఇది ఉద్దేశింపబడిందన్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షునితో భుట్టో చర్చలు

పారిస్, అక్టోబరు 2

పాకిస్తాన్ ప్రధానమంత్రి భుట్టో యీ రోజు ఫ్రాన్స్ అధ్యక్షులు వాలెరీ స్కార్డ్ డి ఎస్టాంగ్‌తో అంతర్జాతీయ, ద్వైపాక్షికలోపాటు అణుఇంధన్ కేంద్రాన్ని ఫ్రాన్స్ సరఫరా చేసే అవకాశంపైనా కూడా చర్చలు జరిపారు.

అన్ని అంశాలపైనా గిస్కార్డ్‌తో చర్చించానని చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భుట్టో అన్నారు. పాకిస్తాన్‌కు ఫ్రాన్స్ ఆయుధాలు సరఫరా చేయటంపైనా కూడా చర్చించారా అన్న ప్రశ్నకు సమాధానమివ్వలేనని భుట్టో అన్నారు.

ఏలూరులో తిరిగి 4,324 గ్రాముల బంగారం స్వాధీనం

విజయవాడ అక్టోబరు 21

గతవారం ఏలూరులో పట్టుబడిన బంగారం కేసును పురస్కరించుకుని నిన్న జరిపిన దాడిలో 4 324 గ్రాముల బంగారం అదనంగా పట్టుబడింది.

ఏలూరులో అక్టోబరు 18 వ తేదీన ఎం.ఎ. రాజమన్నార్ ఇంట్లో 11 200 గ్రాముల బంగారాన్ని స్వాధీనంచేసుకున్నట్లు సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంటు శ్రీ సి. ఎన్. చౌదరి నేడు చెప్పారు.

ఏలూరులోని స్టేట్‌బ్యాంకు బ్రాంచికి ఎక్సైజ్ అధికారులు వెళ్ళి రాజకుమారి తాకట్టుపెట్టిన 4,324 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఒక వ్యక్తివద్ద యింత పెద్దమొత్తాన బంగారం దొరకడం యిదే ప్రథమమని ఆయన అన్నారు. మొత్తం 15.6 కిలోల బంగారం విలువ రు. 7.5 లక్షల ఖరీదు ఎక్సైజ్ సూపరింటెండెంటు శ్రీ సి. ఎన్. వుంటుంది.

మండపేట మున్సిపాలిటీ

టెండరు నోటీసు

Roc No. 2698/75 A3 D 18-10-75

మండపేట మున్సిపాలిటీకి ఎద్దులతోలాగు 3 చెత్త బండ్లు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 10-11-75 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 4 గంటల వరకు మున్సిపల్ కమీషనరుగారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. అదేరోజు గం. 4.30 నిలకు టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు మున్సిపల్ ప్రొక్యూర్‌మెంటు ఆఫీసులో ది. 7-11-75 వ తేదీ లోపున చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. టెండరు డిపాజిట్టు ది. 10-11-75 తేదీ 3 గంటలలోపున కట్టవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

పని వివరం	ఎస్టిమేటు మొత్తం	దరావతు మొత్తం	షెడ్యూల్ ఖరీదు
ఎద్దులతో లాగు 3 చెత్త బండ్లను సప్లయి చేయుట	10 500/- రూ	రూ. 525	రూ 5.20

(సం.) డి. వాసుదేవమూర్తి,
కమీషనరు మరియు స్పెషలాఫీసరు - ఇన్‌చార్జి.
మండపేట మున్సిపాలిటీ,
తి. 18-10-75.

టెండరు ప్రకటన

గ్రామ పంచాయితీ కార్యాలయము, చెర్వు-జమ్ములపాలెం
R. O. C. No. 225/75 A' D 20-10-1975

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా చెర్వు - జమ్ములపాలెం గ్రామ పంచాయితీకి 1975 1976 సంవత్సరం కావలసిన స్టేషనరీ, పబ్లిక్ హెల్తు మరియు ఎలక్ట్రిక్ లైటింగు సామాగ్రి సప్లయి చేయుటకు ది. 6-11-1975, గురువారం మధ్యాహ్నము గం. 3-30 వరకు సీల్డు టెండర్లు కార్యనిర్వహణాధికారిచే తీసుకొనబడి అదే రోజు సాయంకాలము గం. 4-00లకు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు దినములలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	కావలసిన వస్తువులు	చేయవలసిన దరావత్తు
1.	స్టేషనరీ 1975-1976	రూ. 50/-
2.	పబ్లిక్ హెల్తు 1975-1976	రూ 25/-
3.	లైటింగు, ఎలక్ట్రిక్ 1975 1976	రూ 25/-

(సం.) యమ్. భూషణం బి. ఏ,
కార్య నిర్వహణాధికారి,
చెర్వు - జమ్ములపాలెం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు

టెలిఫోను నంబరు: 1085

చిట్ టెండరు నోటీసు నెం. 12/75-76 తేదీ 4-10.75

పేలు చేసిన టెండర్లు ఆమోదం కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే యీ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 28-11-75 మధ్యాహ్నము 3 గంటల వరకు (ఐ. యస్. టి) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారిద్వారా అధికారము పొందిన వారిచే గాని తెరువ బడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము పేలు పనులకు సరియగు క్లాసుల కాంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనుల శాఖలో రిజి

జౌళిపరిశ్రమ జాతీయకమిటి సిఫార్సుల అమలుకై విజ్ఞప్తి

కమ్యూనిస్టు పార్లమెంట్ సభ్యులచే

న్యూఢిల్లీ, అక్టోబరు 21

కాస్టూర్‌భాయి మూడుమిల్లులకు సంబంధించి జౌళి పరిశ్రమ జాతీయ పారిశ్రామిక కమిటీ చేసిన సిఫారసులను ఎలాంటి జాప్యం లేకుండా అమలుచేయాలని అయిదుగురు కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి విజ్ఞప్తి చేశారు.

మూడుమిల్లులలో రెండింటిని స్వాధీనం చేసుకోవాలని, మూడవ మిల్లుకు చెందిన 9 వేలమంది కార్మికులకు రెండు నెలల వేతనాలను చెల్లించాలని కమిటీ సిఫారసు చేసింది.

అక్టోబరు 18 న జరిగిన జాతీయ అపెక్స్ బాడీ సమావేశం కోరిన విధంగా రిట్రెంచ్‌మెంట్, మూసివేత, లేఆఫ్‌లను నిరోధించేందుకు వెంటనే ఆర్డినెన్సును జారీచేయాలని మరొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రకటనపై సంతకం చేసిన వారిలో శ్రీయుతులు యస్. యం. బెనర్జి, రణేన్ సేన్‌లు వున్నారు.

వాసెక్టమీవల్ల ఎండోక్రిన్ గ్రంధి పని అభివృద్ధి

జైపూర్, అక్టోబరు 20

పురుషులు వాసెక్టమీ చేయించుకున్నందువల్ల వృషణాలలో ఎండోక్రిన్ గ్రంధులు చేసేపని అభివృద్ధి చెందుతుందనీ, పురుషహార్మోన్లు ఉత్పత్తిచేసే లేడింగ్ జీవకణాలసంఖ్య పెరుగుతుందని పురుషులపై పరిశోధనలు చేసిన పరిశోధనలలో వెల్లడైంది.

ఉదయపూర్ ఆర్. యన్. టి. వైద్య కళాశాలలో శస్త్రచికిత్స విభాగంలో రీడరు డాక్టర్ ఎ. ఎ గుప్తా శరీర శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ ఎస్. కె. కొఠారీతో కలిసి జరిపిన పరిశోధనలను యీ సంవత్సరం జనవరిలో బ్రిటిష్ సర్జరీ జర్నల్‌లో ప్రకటించారు.

యింతవరకు యీ విధమైన పరిశోధనను లేబొరేటరీలో జంతువులపైనే చేశారు.

డాక్టర్ గుప్తా పురుషులపై చేసిన పరిశోధనలకు అడికతర ప్రాధాన్యత వుంది.

వక్కలేరు వరద నీటిలో చిక్కుకున్న 90 మంది ప్రయాణీకులు

అళ్ళగడ్డ సమీపంలో

హైదరాబాదు, అక్టోబరు 22

అళ్ళగడ్డ సమీపంలో వక్కిలేరు వరద నీటిలో ప్రమాదకరస్థితిలో 90 మంది ప్రయాణీకులు చిక్కుకోగా స్థానికపోలీసులు, తహశీల్దారు పూనవల్ల కొందరు గజ ఈతగాళ్ళు ఆ ప్రయాణీకులను రక్షించిన సంగతి తెలియవచ్చింది.

మూడు ఆర్. టి. సి బస్సులు, రెండు లారీలల్లోవున్న ప్రయాణీకులు శనివారం నాడు కడప-కర్నూలు రోడ్డుమీద అళ్ళగడ్డకు 19 కి మీ.ల దూరంలో వరద నీటిలో చిక్కుకు పోయారు. పెద్దబోధనం బ్రిడ్జివద్ద యికి జరిగింది ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు ప్రయాణీకులంతా వరద నీటిలో చిక్కుకుపోయారు. వారంతా తిరుపతి, నెల్లూరు, ప్రొద్దుటూరుల నుండి హైదరాబాదుకు వస్తున్నవారు. ఆర్. టి. సి. సిబ్బంది ప్రయాణీకులను, వాహనాలను వరద నీటినుండి రక్షించాలని సాయంత్రం వరకు ప్రయత్నించారు. కానీ ఎటువంటి ఫలితం లేకపోయింది. సాయంత్రానికి పోలీసులకు కబురు చేశారు. డి. యస్. పి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, తహశీల్దారు, స్థానిక శాసన సభ్యుడు వెంటనే అక్కడకువచ్చి పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుండటాన్ని గమనించారు.

ప్రయాణీకులకు అధికారులు ధైర్యం చెప్పి కోయిలకుంట్ల నుండి ఈతనిపుణులను, సిందాలనుండి ఫైర్ సిబ్బందిని రావించారు. ఉదయం నుండి అన్నహారాలు లేకుండా ప్రయాణీకులకు ఆహారం పొట్లాలు అందజేశారు. రాత్రంతా వరద నీటిలో పోరాడిన అనంతరం మొత్తానికి ప్రయాణీకులను, వాహనాలను సురక్షితంగా అళ్ళగడ్డ వైపుకు చేర్చగలిగారు. 10 వ తేదీ ఉదయం 7 గం॥లకు ప్రయాణీకులు అళ్ళగడ్డ చేరారు.

'లాంగ్‌మార్చ్'40వ వార్షికోత్సవం

టోక్యో అక్టోబరు 2

చైనా విప్లవ నాయకత్వంలో ప్రధానమైన "లాంగ్‌మార్చ్" 40 వ వార్షికోత్సవం జరుగుతున్న పెకింగ్‌లో జరిగింది.

ఆ పోరాటంలో కీలకపాత్ర వహించిన 80-90 "సాంస్కృతిక విప్లవం"లో అవతలివైపున్న ప్రముఖులు హోంగ్ లిగి అధికార స్థానాల్లో కనిపించడం ఉత్సవాల్లో ఒక విశేషం. అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ ఐదురోజుల పర్యటనతో యీ ఉత్సవాలు కలిశాయి. ఈ సందర్భంగా జరిగిన విందులో కిసింజర్ ప్రసంగిస్తూ "మహా తిరుగుబాటు విజయాలు సాధించడానికి ప్రతిఘటనను ఎదుర్కొనే సంకల్పం ప్రధానం" అని లాంగ్ మార్చ్ విజయం నిరూపించిందన్నారు.

రష్యన్‌లో నెహ్రూ 'ప్రపంచదర్శిని'

శ్రీమతి గాంధీ పీఠిక

మాస్కో, అక్టోబరు 22

జవహర్‌లాల్ నెహ్రూ రచించిన "ప్రపంచదర్శిని" (గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ) రష్యన్ భాషలో ప్రచురింపబడటం రాష్ట్ర రంగంలో భారత్-సోవియట్ సహకారానికి అద్భుతమైన ఉదాహరణ అని ప్రధాని శ్రీమతి గాంధీ అభివర్ణించారు.

రష్యన్ ప్రతికి ముందుమాట రాస్తూ "ప్రపంచ సాంస్కృతిక సాంప్రదాయాలను అవగాహనచేసుకోవడానికి వాస్తవంగా చిత్తశుద్ధితో తపించిన మానవుడి అన్వేషణ ధోరణిని ఈ గ్రంధం చూపుతుంది.

భారతీయుడైనందుకు అయనగర్వించాడు. భారతదేశం పేదరికాన్ని అధిగమించాలనీ, మానవాళి ప్రగతి, విజయాలలో తనవంతు పాత్ర నిర్వహించాలని ఆశించాడు. ఆసియా ఆసియా దృక్పథాన్ని మన ముందుంచాడు. దీన్ని చరిత్ర గ్రంథాలు తగినంతగా నిట్టించుకోలేదు" అని పేర్కొన్నారు.

గ్రామీణ ఆర్థికాభివృద్ధి

బ్యాంకుల పాత్రపై గోష్ఠి

నవంబరు 11, 12తేదీలలో హైదరాబాద్‌లో

హైదరాబాద్, అక్టోబరు 22

గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్రపై నవంబరు 11, 12 తేదీలలో హైదరాబాద్‌లో గోష్ఠి ఏర్పాటు చేయబడింది.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాధరెడ్డి, గోష్ఠి ప్రారంభిస్తారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పి. రంగారెడ్డి, వి. సుబ్బారావు, టి. అంజయ్య హాజరవుతారు.

శ్రీయుతులు మొహిత్‌సేన్, డాక్టర్ రాజ బహదూర్‌గౌడ్, వై. వి. కృష్ణారావు చర్చలకు అధ్యక్షత వహిస్తారు.

ప్రముఖ సహకారోద్యమ నాయకులు, ఆర్థిక వేత్తలచే వ్యాసాలు, వ్రాయించి సావనీర్ ప్రచురించాలని నిర్ణయించబడింది.

ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్ర డైరెక్టర్‌గా శ్రీ వెంకటేశ్వర్లు

హైద్రాబాదు, అక్టోబరు 22

ఇటీవలిదాకా పోర్ట్‌బ్లెయిర్‌లో ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్‌గావున్న శ్రీ పి. వెంకటేశ్వర్లు ఈ నెల 15 వ తేదీన హైద్రాబాద్‌లోని ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ పదవిని స్వీకరించారు. హైద్రాబాదు కేంద్రం డైరెక్టర్ శ్రీ పి బాలగురుమూర్తిని ఆకాశవాణి బెంగుళూరు కేంద్రం డైరెక్టర్‌గా నియమించారు.

సరుకుల నాణ్యత, సకాలంలో సరఫరా

విదేశీ ఎగుమతిదారుల పలువురి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22

అంతర్జాతీయ మార్కెటింగ్ వ్యూహాలపై ఆరు రోజులపాటు జరగనున్న గోష్ఠి మొన్న ప్రారంభమైంది. భారతదేశ ఎగుమతిదారులు సరుకుల నాణ్యతకు కాపాడవలసిందిగాను, క్రమబద్ధమైన విధంగా సరుకులు సరఫరా జరిగేట్లు చూడవలసిందిగాను గోష్ఠిలో ప్రసంగించిన ఎలుపురు విజ్ఞప్తి చేశారు.

భారత ఎగుమతిదారులు త్వరితగతిని, సకాలంలో సరుకుల డెలివరీ యివ్వలేక పోతున్నందువల్ల, విదేశీ మార్కెట్లలో ఎక్కువగా అబ్బి పొందలేక పోతున్నారని భారత విదేశీ వాణిజ్య సంస్థకు చెందిన డాక్టర్ వి. కె పాండే చెప్పారు.

జి యస్. పి. మార్కెట్లు ప్రత్యేకించి కొనుగోలుదార్ల మార్కెటేసనీ, ఇక్కడ ప్రసంగం అంతటనుండీ వచ్చిన సరుకుల ఎగుమతిదారులు పోటీని ఎదుర్కోవలసి వుందనీ ఆయన చెప్పారు కొనుగోలుదారులు సకాలంలో సరుకులు డెలివరీ అయేట్లు, క్రమబద్ధంగా సరఫరాలు అందుతూయీ, అందవా, దృఢీకరింపబడిన నమూనాల మేరకు ఎగుమతి సరుకులు వున్నాయా, లేదా, కొనుగోలు దారులు తమ ఖాతాదారులకు యిచ్చిన హామీలకు అనుగుణంగా ఎగుమతి సరుకులున్నాయా, లేదా అన్న అంశాలను దృష్టిలో వుంచుకుని వారు సరుకులను కొనుగోలు చేస్తారని ఆయన చెప్పారు.

సహారా సమస్యపై భద్రతా సంఘ సమావేశం వాయిదా

ఐ. ఆర్. న. అక్టోబర్ 21

సహారాలోకి మూడున్నర లక్షల మంది యాత్రను అనవలసిందిగా మొరాకో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసే తీర్మానాన్ని ఎరిగిలించకుండానే సహారా సమస్యపై ఐరాస భద్రతా సంఘ సమావేశం వాయిదా పడింది.

ఈ యాత్రను ఉపసంహరించుకోవలసిందిగా మొరాకో రాజు హసన్‌కు భద్రతా సంఘం వెంటనే విజ్ఞప్తిచేయాలని స్పానిష్ ప్రతినిధి కోరారు. మొరాకన్ల యాత్ర ఉద్దేశం తెలుసుకోవడానికి ఐరాస ఒక బృందాన్ని పంపాలని స్పెయిన్‌కూ, సహారా లోకికూడా ఈ బృందాన్ని అనుమతిస్తామనీ చెప్పారు.

సహారాను ఇవ్వకపోతే ఐరాసను నిరాకరిస్తాం

మరాకేష్ (మొరాకో), అక్టోబరు 21

సహారాను తమకు అప్పగించేందుకు స్పెయిన్ ఒప్పుకోకపోతే, శాంతియాత్రను అనవలసిందిగా ఐరాసచేసే విజ్ఞప్తిని నిరాకరిస్తామని ప్రభుత్వవర్గాలు నిన్న తెలిపాయి.

లక్షలమంది నుండి ఎంపిక చేయబడిన 350 000 మంది నడే సరిహద్దువద్ద సమీకరించబడతారు. ప్రదర్శకులు సహారాలోకి వెళ్ళిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని మొరాకో సూచనప్రాయంగా తెలిసింది.

గతవారంనుండి మొరాకో సరిహద్దువెంట 20 వేల మంది పైనికులు సిద్ధంగాఉన్నారు.

పెద్దాపురంలో హైకో ఫాబ్రిక్స్ డిపో

మంత్రి నర్సారెడ్డిచే ప్రారంభోత్సవం

పెద్దాపురం, అక్టోబరు 22

పట్టణంలో మెయిన్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన హైకోఫాబ్రిక్స్ 107 వ స్టాలుకు రెవిన్యూశాఖ మంత్రి శ్రీ పి నర్సారెడ్డి ఈనెల 16 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మునిసిపల్ సభ్యులు శ్రీమతి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు.

హైకో అధ్యక్షులు శ్రీ వి. శ్రీరాములు స్వాగతం పలికారు.

వేదికపై జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ పంతం పద్మనాభం, పిఠాపురం శాసన సభ్యులు శ్రీ సూర్యనారాయణ ఆసీనులయ్యారు.

శ్రీ నర్సారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో జరిగిన చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి జరుగుతున్నదని మిల్లు వస్త్రాలతో చేనేత వస్త్రాలు పోటీచేసే స్థితికి రావాలనన్నారు.

ఆ తరువాత పెద్దాపురం శాఖాకాపీలో వీరవరం గ్రామ హరిజనులు 283 మందికి ఇళ్ళ స్థలాలపట్టాలను శ్రీర్నారెడ్డి పంపిణీ చేశారు.

పెద్దాపురం అటవీ అంధ్రులకు మిగులు భూమి ఇవ్వాలని కోరుతూ శ్రీ బళ్ళ అప్పారావు, శ్రీ దొండపాటిమార్టిన్, 1, 2 వార్డుల పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని శ్రీ పి. అప్పారావు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

ఎయిర్ ఇండియా ప్రయాణీకుల చార్జీలు హెచ్చింపు

డిసెంబరు నుండి

న్యూఢిల్లీ, అక్టోబరు 22

ఎయిర్ ఇండియా ప్రయాణీకుల రేట్లను సరుకుల రవాణా రేట్లను 1975 డిసెంబరు 1 నుండి 3 శాతం పెంచనున్నది.

క్రూడ్ ధరలు ఇటీవల 10 శాతం పెంచినందుకు ఈ తర్వాత తీసుకుంటున్నట్లు ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. ఉన్ని విలేకరులకు తెలియజేశారు.

1975 ఏప్రిల్‌నుండి సెప్టెంబరువరకు ఆరునెల్లలో ఎయిర్ ఇండియాకు రు. 1 20 కోట్లు నుగులు తేలిందని, యీ సంవత్సరం రెండో సగభాగంలోకూడా అనుకోనుండా వ్యయం పెరిగితే మినహాయింపై విదంగా మిగులు తేలవచ్చునని అన్నారు.

భారతదేశానికి వినోద యాత్రికుల రాకపై అత్యవసర పరిస్థితి ప్రభావం ఏమాత్రంలేదని అన్నారు. పోగా ఈ సంవత్సరం యాత్రికుల సంఖ్య పెరిగిందని చెప్పారు.

కిడీబ్యాంక్ పథకం పురోగతి

హైద్రాబాదు, అక్టోబరు 21

ఆంధ్రబ్యాంకు ప్రారంభించిన కిడ్డీ బ్యాంకు పథకంక్రింద ఒక కోటి రూపాయలు, భాగ్యలక్ష్మి పథకం క్రింద మరొక కోటిరూపాయలు డిపాజిట్లు చేశాయి. ఈ విషయాన్ని బ్యాంకు చైర్మన్ శ్రీ నారాయన్ నేడిక్కడి వెల్లడించారు.

కల్పతరు పథకం కింద అత్యధిక సంఖ్యలో డిపాజిట్ దారులు చేరారని ఆయన తెలిపారు.

1923 లో మచిలీపట్నంలో కీ. శే పట్టాభిసీతారామయ్య ప్రారంభించిన ఈ బ్యాంకు యిప్పుడు దేశం మొత్తంపైన ప్రైవేటు బ్యాంకులలోకెల్లా పెద్దదిగా రూపొందింది ఈనెల 20 న బాకాడులో మరొక శాఖని ఏర్పాటుచేస్తున్నారు. దానితో శాఖల సంఖ్య 393 కు పెరుగుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ, దానితో పాటు ఇతర రాష్ట్రాలలో కూడ 49 శాఖలు యీ బ్యాంకుకు వున్నాయి.

ఆంధ్ర బ్యాంకు 35 సహకార సంస్థలకు వ్యవసాయరంగ అభివృద్ధికి అప్పులిచ్చింది.

దాదాపు అక్షమంది రైతులకు 15 కోట్ల రూపాయలూ, చిన్న పరిశ్రమలకు రు. 18 కోట్ల 61 లక్షలు అప్పులిచ్చింది.

ఒరిస్సాలోకూడ ఈబ్యాంకు రు. 16కోట్ల వరకు అప్పులిచ్చింది.

ఆంధ్రబ్యాంకు కెనాల్

మిర్యాలగూడ, నల్గొండజిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమకాలువకుఆక్కడి రైతులు "ఆంధ్ర బ్యాంకు కెనాల్" అని పేరు పెట్టుకున్నారు. రెండు లిఫ్టు ఇరిగేషన్ పథకాలకు, "అదిత్య" "అరవింద" అనే పథకాలకు యీ బ్యాంకు ఆర్థిక సహాయం చేసింది.

3200 అవిభక్త కుటుంబాలు ఒక సహకార సంస్థగా ఏర్పడగా దానికి యీ ప్రాంతంలో ఆంధ్ర బ్యాంకు రు. 14 లక్షల ఆర్థిక సహాయం చేసింది

మైసూరు మెడికల్ ఎగ్జిబిషన్

మైసూరు, అక్టోబరు 21

మైసూరు వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్‌ను ఇప్పటికి అక్షమంది తిలకించారు.

ఆరోగ్య రక్షణపై ప్రజలకు వివరించి వడిహేను రూపాయలకే వైద్య పరీక్ష చేయడం ఎగ్జిబిషన్‌లో జరుగుతుంది. గేట్ వద్ద పరిశీలనద్వారా వచ్చిన మొత్తాన్ని, కోబాల్ట్ యూనిట్, కార్సినోడేర్ యూనిట్ ల స్థాపనకు వినియోగిస్తారు.

సరుకుల నాణ్యత, సకాలంలో సరఫరా

విదేశీ ఎగుమతిదారుల పలువురి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22

అంతర్జాతీయ మార్కెటింగ్ వ్యూహాలపై ఆరు రోజులపాటు జరగనున్న గోష్ఠి మొన్న ప్రారంభమైంది. భారతదేశ ఎగుమతిదారులు సరుకుల నాణ్యతకు కాపాడవలసిందిగాను, క్రమబద్ధమైన విధంగా సరుకులు సరఫరా జరిగేట్లు చూడవలసిందిగాను గోష్ఠిలో ప్రసంగించిన ఎలుపురు విజ్ఞప్తి చేశారు.

భారత ఎగుమతిదారులు త్వరితగతిని, సకాలంలో సరుకుల డెలివరీ యివ్వలేక పోతున్నందువల్ల, విదేశీ మార్కెట్లలో ఎక్కువగా అబ్బి పొందలేక పోతున్నారని భారత విదేశీ వాణిజ్య సంస్థకు చెందిన డాక్టర్ వి. కె పాండే చెప్పారు.

జి యస్. పి. మార్కెట్లు ప్రత్యేకించి కొనుగోలుదార్ల మార్కెటేసనీ, ఇక్కడ ప్రసంగం అంతటనుండీ వచ్చిన సరుకుల ఎగుమతిదారులు పోటీని ఎదుర్కోవలసి వుందనీ ఆయన చెప్పారు కొనుగోలుదారులు సకాలంలో సరుకులు డెలివరీ అయేట్లు, క్రమబద్ధంగా సరఫరాలు అందుతూయీ, అందవా, దృఢీకరింపబడిన నమూనాల మేరకు ఎగుమతి సరుకులు వున్నాయా, లేదా, కొనుగోలు దారులు తమ ఖాతాదారులకు యిచ్చిన హామీలకు అనుగుణంగా ఎగుమతి సరుకులున్నాయా, లేదా అన్న అంశాలను దృష్టిలో వుంచుకుని వారు సరుకులను కొనుగోలు చేస్తారని ఆయన చెప్పారు.

సహారా సమస్యపై భద్రతా సంఘ సమావేశం వాయిదా

ఐ. ఆర్. న. అక్టోబర్ 21

సహారాలోకి మూడున్నర లక్షల మంది యాత్రను అనవలసిందిగా మొరాకో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసే తీర్మానాన్ని ఎరిగిలించకుండానే సహారా సమస్యపై ఐరాస భద్రతా సంఘ సమావేశం వాయిదా పడింది.

ఈ యాత్రను ఉపసంహరించుకోవలసిందిగా మొరాకో రాజు హసన్‌కు భద్రతా సంఘం వెంటనే విజ్ఞప్తిచేయాలని స్పానిష్ ప్రతినిధి కోరారు. మొరాకన్ల యాత్ర ఉద్దేశం తెలుసుకోవడానికి ఐరాస ఒక బృందాన్ని పంపాలనీ స్పెయిన్‌కూ, సహారా లోకికూడా ఈ బృందాన్ని అనుమతిస్తామనీ చెప్పారు.

సహారాను ఇవ్వకపోతే ఐరాసను నిరాకరిస్తాం

మరాకేష్ (మొరాకో), అక్టోబరు 21

సహారాను తమకు అప్పగించేందుకు స్పెయిన్ ఒప్పుకోకపోతే, శాంతియాత్రను అనవలసిందిగా ఐరాసచేసే విజ్ఞప్తిని నిరాకరిస్తామని ప్రభుత్వవర్గాలు నిన్న తెలిపాయి.

లక్షలమంది నుండి ఎంపిక చేయబడిన 350 000 మంది నడే సరిహద్దువద్ద సమీకరించబడతారు. ప్రదర్శకులు సహారాలోకి వెళ్ళిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని మొరాకో సూచనప్రాయంగా తెలిసింది.

గతవారంనుండి మొరాకో సరిహద్దువెంట 20 వేల మంది పైనికులు సిద్ధంగాఉన్నారు.

ప్రొద్దుటూరులో మతబోధకుని దురాగతాలు :

చర్యలకై ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

ప్రొద్దుటూరు, అక్టోబరు 20

ఖమ్మం జిల్లాలో ప్రొద్దుటూరు గ్రామములో క్యాథలిక్ మత బోధకునిగా చలామణి అవుతున్న చెన్నపరెడ్డి తన బోధనల మత్తుతో పెత్తందార్ల ప్రాపకం సంపాదించి, విదేశాల డబ్బుతో కిరాయి రౌడీలను మేపుతూ గ్రామంలో వైరవిహారం చేస్తున్నాడు చివరకు ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని కూడా అవహేళన చేస్తూన్నాడు. చర్య తీసుకోని కారణంగా ఆ మురాదౌర్జన్యాలు కృతమించి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల అభిమానుల పైనే దురాగితాలు జరుపబడింది.

గ్రామంలో కాంగ్రెసు కార్యకర్తగా వుంటున్న శ్రీ పూనాటి బాస్కరయ్య అనే రైతు యీ నెల 13 వ తేదీన తన పరిపొలంలో మందు చల్లుటకు వెళ్ళటం కనిపెటి యీ మురాకు చెందిన వస్పేందుగురు దుండగులు ఆయన్ను చంపాలనే తలంపుతో పొలం వద్దకు వెళ్ళారు. అది కనిపెట్టి శ్రీ భాస్కరయ్య వారినుంచి తప్పించుకోవాలని సమీపంలోవున్న నాగిలిగొండు గ్రామం వైపు పరుగెత్తగా దుండగులు అయన్ను వెంబడించి తరిమి పట్టుకొని విపరీతంగా కొడుతుండే ఆ సమయానికి సమీపంలో పొలాల్లోవున్ననవారు వచ్చి ఆయన్ను కాపాడి ప్రమాదకర పరిస్థితిలో ఖమ్మం ఆస్పత్రిలో చేర్చారు

దుండగులు అంతటితో ఆగకుండా నాగిలిగొండ గ్రామంనుంచి కూడా కొందరిని ప్రోత్సహించేసి వెళ్ళారు. చెన్నపరెడ్డి స్థిరంగా 30 40 మంది రౌడీలను వెంట వేసుకొని గ్రామంలో అనేక ఇండ్లపైన దాడి చేయించి బీభత్సాన్ని కలిగించారు. ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులైన కార్యకర్త శ్రీ తుమ్మూరు సీతారామయ్య ఇంటిపైన రాళ్ళవర్షం కురిపించి ఇల్లంతా గుల్లచేశారు యీ దాడికి గ్రామ పంచాయితీ సర్పంచ్ కూడా తోడ్పడ్డారు. శ్రీ సీతారామయ్యకు 10 వేల రూపాయల నష్టం జరిగింది.

మతగురువైన చెన్నపరెడ్డి మురా శ్రీ భాస్కరయ్యపైన జరిపిన అత్యాచారాన్ని గురించి, గ్రామంలో గావించిన బీభత్సకాండను గురించి 14 వ తేదీ ఉదయమే ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరుకు తెలియజేస్తూ ఆ గ్రామంలో జరుగుతున్న ప్రమాదాన్ని నివారించమని కోరారు

ఖమ్మం నుండి సర్కిల్ ఇన్‌స్పెక్టరు స్వయంగా వెళ్ళి జరిగిందంతా మాకాలుడు. తనఅధీనంలోవున్న చింతకాని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు కబురుచేస్తానని చెప్పాడు.

జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ వాసిరెడ్డి వెంకటపతి, జిల్లా కౌకమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ పోరుపల్లి పుల్లయ్య జిల్లా యువజన సమాఖ్యకార్యదర్శి శ్రీ టి వి చౌదరి యీనెల 16న ఆ గ్రామంవెళ్ళి యీ మత బోధకుని బీభత్సకాండ గురించి తెలుసుకున్నారు.

అమెరికాలో వున్న మత సంస్థల నుంచి యిప్పటికి అపారముగా వస్తున్న గోధుమలు, వంటనూనె, రవ్వ, వస్త్రములు అన్నిటినీ యిప్పుడు మత గురువైన యీ చెన్నపరెడ్డి సొమ్ము చేసుకొని దానితో భూములు ఖరీదు చేయడం, లాభానికి తిరిగి అమ్ముకోవడం, వడ్డీ వ్యాపారం చేయడంలాంటి అనేక అక్రమాలెన్నిటినో గావిస్తున్నట్లుగా యీ ప్రాంతంలో వారి మతం పుచ్చుకున్న అనేకమంది కాజీపేటలో వున్న విషయం తెలిసిన పరిణామంగా యిరవై యిదేళ్ళ మరొక చోటికి బదిలీ చేసినప్పటికీ వీరు యీ గ్రామాన్ని వదిలిపెట్టకుండా తన దుష్ప్రవర్తనలు కొనసాగిస్తున్నారు,

మరికొంతమంది పెత్తందారు కూడా తోడ్పడ్డారు. శ్రీ సీతారామయ్యకు 10 వేల రూపాయల నష్టం జరిగింది.

మతగురువైన చెన్నపరెడ్డి మురా శ్రీ భాస్కరయ్యపైన జరిపిన అత్యాచారాన్ని గురించి, గ్రామంలో గావించిన బీభత్సకాండను గురించి 14 వ తేదీ ఉదయమే ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరుకు తెలియజేస్తూ ఆ గ్రామంలో జరుగుతున్న ప్రమాదాన్ని నివారించమని కోరారు

ఖమ్మం నుండి సర్కిల్ ఇన్‌స్పెక్టరు స్వయంగా వెళ్ళి జరిగిందంతా మాకాలుడు. తనఅధీనంలోవున్న చింతకాని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు కబురుచేస్తానని చెప్పాడు.

జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ వాసిరెడ్డి వెంకటపతి, జిల్లా కౌకమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ పోరుపల్లి పుల్లయ్య జిల్లా యువజన సమాఖ్యకార్యదర్శి శ్రీ టి వి చౌదరి యీనెల 16న ఆ గ్రామంవెళ్ళి యీ మత బోధకుని బీభత్సకాండ గురించి తెలుసుకున్నారు.

అమెరికాలో వున్న మత సంస్థల నుంచి యిప్పటికి అపారముగా వస్తున్న గోధుమలు, వంటనూనె, రవ్వ, వస్త్రములు అన్నిటినీ యిప్పుడు మత గురువైన యీ చెన్నపరెడ్డి సొమ్ము చేసుకొని దానితో భూములు ఖరీదు చేయడం, లాభానికి తిరిగి అమ్ముకోవడం, వడ్డీ వ్యాపారం చేయడంలాంటి అనేక అక్రమాలెన్నిటినో గావిస్తున్నట్లుగా యీ ప్రాంతంలో వారి మతం పుచ్చుకున్న అనేకమంది కాజీపేటలో వున్న విషయం తెలిసిన పరిణామంగా యిరవై యిదేళ్ళ మరొక చోటికి బదిలీ చేసినప్పటికీ వీరు యీ గ్రామాన్ని వదిలిపెట్టకుండా తన దుష్ప్రవర్తనలు కొనసాగిస్తున్నారు,

'మనుషులంతా ఒక్కటే'లో యస్. టి. రామారావు

"మనుషులంతా ఒక్కటే"

వ్యక్తికీ వ్యక్తికీ మధ్య అంతరాలు సృష్టించి తారతమ్య భేదంతో మానవత్వపు విలువలను మంటకలిపే నేటి సమాజానికి ఒక చక్కటి ప్రబోధం రాజేంద్రకుమార్ సమర్పించిన రంగుల చిత్రం ఆదిత్యచిత్ర వారి "మనుషులంతా ఒక్కటే. ఈనెల 18 వ తేదీనుండి నెల్లూరు పరిసర ప్రాంతాలలో జరుగనున్న షెడ్యూలుతో దాదాపు 13 రీళ్ళు పూర్తి అవుతుంది. చక్కటి ప్రదేశాలలో కన్నుల పండుగగా నాలుగు పాటలు చిత్రీకరింపబడ్డాయి. వాటిని చిత్రీకరణ చిత్రానికి హైలెట్. సంభాషణలో చిత్రం పూర్తి అవుతుంది.

కథా గమనంలోని చురుకుదనం, నన్నివేశాలలో పటుత్వం, మాటలలో మధురత్వం, దర్శకత్వంలోని సూతనత్వాన. దాసరి నారాయణరావు ప్రతిభను పదిమందీ గుర్తుచేస్తున్న చిత్రం "మనుషులంతా ఒక్కటే"

దాసరి నారాయణరావు దర్శకత్వంలో పద్మశ్రీ యస్. టి. రామారావు ప్రధానపాత్రంగా నటిస్తున్న యీ చిత్రంలో నటరత్న విచిత్రమైన పాత్రలో ప్రేక్షకుల మన్ననలను పొందుతారు.

ఈ చిత్రంలో జమున, మంజుల, సత్యనారాయణ, నాగేష్, కొమ్మినేని మొదలగువారు నటిస్తున్న యీ చిత్రానికి సంగీతం యస్. రాజేశ్వరరావు, ఛాయ కన్నప్ప. నిర్మాతలు. దుడ్డు వెంకటేశ్వరరావు, వి. మహేష్.

స్క్రీన్‌ప్లే - మాటలు - దర్శకత్వం : దాసరి నారాయణరావు.

మహేశ్వరిమహాత్మ్యం

నవంబరు విడుదల

ఉత్తర వేదారణంగా ప్రసిద్ధిపొందిన మద్రాసుకు 12 మైళ్ళ దూరంలోని తిరువేర్కాడు గ్రామంలో వెలసిన సత్పతకన్యలోను కనిష్టకనకన్యయైన బాలాంబిక లేక కృష్ణమారి కథా చిత్రమిది. కె. ఆర్. విజయ, జెమినిగణేశ్, సుందరరాజన్, ఎం. ఆర్. వాసు, యస్ వరలక్ష్మి, పుష్పలత మున్నగువారు నటించిన యీ యం ఏ సి పిక్చర్స్ వారి ఈస్మన్ కలర్ భక్తి చిత్రానికి రచన అనిపెట్టి, దర్శకుడు వియత్నాంవీడు సుందరం, సంగీతం : వేలూరి కృష్ణమూర్తి విజయ్ కిరణ్ పిక్చర్స్ విడుదల.

మోడల్ ప్రొడక్షన్స్

హైదరాబాద్ ప్రొడక్షన్స్ వారి తొలి సాంఘిక చిత్రానికి అక్టోబరు 6 వ తేదీ ఉదయం 10-30 గంటలకు ప్రకాష్ స్టూడియోలో ముహూర్తం జరిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సి. సీతారామస్వామి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, శ్రీ అక్కినేని అనందరావు (శారద ఎంటర్ ప్రైజెస్) క్లాప్ చేశారు. ముహూర్తపుషాట్లు వాయకి నాయకులు కృష్ణంరాజు, వాణిశ్రీలమీద తీశారు.

వాణిశ్రీ, కృష్ణంరాజు, సత్యనారాయణ, రావుగోపాలరావు, జయంతి, రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య, గిరిజ ఇంతవరకు ఎన్నికయిన ప్రధానతారాగణం. తొలి షెడ్యూలు ఆరు రోజులపాటు జరిగింది.

మాటలు, పాటలు: ఆదార్య ఆత్రేయ, సంగీతం పెండ

ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు పూనుకొనకపోతే చిన్న రైతులు దివాళాతీసే దారుణ పరిస్థితి

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గం హెచ్చరిక; పుగాకు రైతులకు తక్షణమే అప్పులిప్పించాలని విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 20

ఉత్పత్తి ఖర్చులు పెరగడంతోపాటు, వరదలు, తెగుళ్ళవల్ల పంటలు దెబ్బతిని రైతులు దిక్కుతోచని స్థితిలో వుండగా, దాన్ని ఆసరా చేసుకొని మిల్లర్లు అతి తక్కువ ధరలకు తమ ఏజెంట్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నందున ప్రభుత్వం తక్షణమే మార్కెటులో ప్రవేశించి ధాన్యం కొనుగోలు చేయాలని, లేదంటే అనేకమంది చిన్న రైతులు దివాళా తీసే దారుణ పరిస్థితి వుందని పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘం ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ ధరల విధానంకూడా వినిమయదారుల, ఉత్పత్తిదారుల ప్రయోజనాల కనుగుణంగావుండాలని, మధ్యదళారీలు లాభపడే విధంగా వుండరాదని తీర్మానంలో కోరింది

ఏలూరులో యీ నెల 6 వ తేదీన జరిగిన జిల్లా రైతు సంఘ కార్యవర్గం పరిస్థితి నంతా చర్చించి పై తీర్మానం ఆమోదించింది.

సమావేశం శ్రీ కారుమూడి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ సంకు అప్పారావు రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను వివరించారు సూతన పరిస్థితిలో రైతుసంఘం నిర్మాణం, కార్యక్రమం గురించి శ్రీ ఇందుకూరి సుబ్బారాజు వివరించారు.

గ్రామ స్థాయినుండి రైతాంగ సమస్యలు తీసుకొని పనిచేయవానికి వీలుగా గ్రామ సంఘాల నిర్మాణం చేయాలని, డిసెంబరు నెలాఖరుకు 2 వేల సభ్యత్వం చేర్పించాలని, 500 రైతులొకరు సత్రికకు చందాదార్లను చేర్పించాలని కార్యక్రమం తీసుకున్నారు

ప్రధాని సూతన ఆర్థిక కార్యక్రమాన్ని బలపరుస్తూ అధికోత్పత్తికై రైతులకు, డిపార్టుమెంటుకు మధ్య సమన్వయం వుండే విధంగా జిల్లా వ్యవసాయోత్పత్తి మహాసభ జరపాలని, యీ విషయమై జిల్లా అధికార్లతో చర్చించి ప్రభుత్వం ప్రకటించే వివిధ ఎత్తకాలు సామాన్య రైతాంగానికి ఉపయోగపడేలా అమలు జరిపించుకునేందుకు కృషి చేయాలని కార్యవర్గం నిర్ణయించింది

గతంలో మాదిరిగానే 4½ ఎకరాలలోపు రైతులను లెవీనుండి మినహాయించి, పెద్ద భూస్వాములనుండి లెవీ తప్పించే అధికారులను శిక్షించాలని మరో తీర్మానంలో కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

పుగాకు రైతులకు అప్పులు

పుగాకు పండించే రైతులకు జరీమానం చేయబడిన బ్యాంకులనుండి పుగాకుకం పేపిలి ప్రమేయం లేకుండా నేరుగా గ్రూప్‌గ్యారంటీ స్కీముపై అప్పులిప్పించాలని, కౌలురైతుకు యీ అప్పులివ్వాలని, బోరు వున్న బావుల క్రింద భూములన్నీ గ్యారంటీ నిటీ వసతి కలిగినవిగా భావించి దాని కనుగుణంగా తప్పనిసరిగా అప్పులిచ్చేలా అదేశాలు పంపాలని, అత్యవసరంగా ఎనిజరుగుటకు వెనువెంటనే పుగాకుఎంటకు ప్రత్యేకకేటాయింపు చేసి బ్యాంకు యస్ రుణాల ద్వారా ఎదువులు సరఫరా చేయాలని కార్యవర్గం ప్రభుత్వాన్నికోరింది.

గిట్టుబాటు ధరల సాధనకై వరంగల్ జిల్లాలో కార్యక్రమం

రైతాంగానికి గిట్టుబాటు ధరలు రాబట్టేందుకు, వ్యాపార పంటలపై విధించిన ఎన్నుబను రద్దు గావించేందుకు ప్రత్యేక సదస్సులు, మహాసభలు జరపాలని వరంగల్ జిల్లా రైతు సంఘ కార్యకర్తల సమావేశం కార్యక్రమం తీసుకున్నది. తాలూకాస్థాయిలో విద్యుచ్ఛక్తి వాడకందార్ల సదస్సులుకూడా జరపాలని నిర్ణయించింది

ఈ సమావేశం జిల్లా రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్ మల్లారెడ్డి అధ్యక్షతన వరంగల్‌లో ఆదివారం జరిగింది.

మానుకోట, జనగామ వరకాల, నర్సంపేట, ములుగు, వరంగల్ తాలూకాల నుండి 75 మంది కార్యకర్తలు హాజరయ్యారు

రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అర్రుల్ల రామచంద్రారెడ్డి బలమైన రైతు ఉద్యమాల అవశ్యకతను పొక్కిచెప్పారు జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ ఎమ్ మోహన్‌రావు జిల్లా సంఘ కార్యకలాపాలు వివరించారు.

శ్రీయుతులు డి పీతారెడ్డి, లింగయ్యరెడ్డి వెంకట రామయ్య, ఎం కృష్ణ, జి డి. సోమ నరసయ్య, జి.రాజిరెడ్డి, కొమురారెడ్డి, తమ తమ తాలూకాలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు

డిసెంబరు మాసాంతానికి జిల్లాలో 50 వేల రైతుసంఘ సభ్యత్వం చేర్పించాలని, కనీసం 300 గ్రామాల్లో గ్రామ సంఘాల నిర్మాణం చేయాలని, 500 'రైతులొకరు' పత్రికకు చందాదార్లను చేర్పించాలని నిర్ణయించారు.

నర్సంపేట, ములుగు తాలూకాలలో రామప్ప, లకారం, పాఖాల్ చెర్వులను మధ్యరకం చెరువులుగా ప్రభుత్వం లెక్కలికి తీసుకొని అదనపు నీళ్ళు వసూళ్లకు పూనుకున్నందుకు యీ సమావేశం అసమ్మతిని తెలియజేస్తూ యీ చెర్వుల క్రింద భూములున్న రైతులను సమీకరించి ప్రత్యేకంగా, విడివిడిగా సదస్సులు జరిపి అందోళన చేయాలని తీర్మానించారు.

టిటాఘర్ పేపర్ మిల్ కార్మిక విజయం

కటక్, అక్టోబరు 22

కటక్ (ఒరిస్సా)లోని చండీవార్ వద్దనున్న టిటాఘర్ కాగితం మిల్లు 3 వ యూనిట్‌లోని 1100 మంది కార్మికులు 500 మంది తాత్కాలిక ఉద్యోగులు 18 శాతం బోనస్, ఒక శాతం ఉచిత సహాయం, ఒక్కొక్కరికి నూరు రూపాయల బహుమానం ఛాయిస పాధించుకున్నారు వీటన్నిటికి కలిపి రు. 6 36 లక్షలు వారు సాధించుకున్నారు.

గత సంవత్సరం వీరికి 8.33 శాతం బోనస్, 1.07 శాతం ఉచిత సహాయం, రు 75 బహుమానం చొప్పున మాత్రమే లభించాయి

ఈ సంవత్సరం కార్మికులు ముఖ్యమంత్రి పటనాయక్ నిధికి రు 0 వేలు, రాష్ట్ర ఫారెస్టు వ్యతిరేక మహోద్యమానికి రు. 8 వేలు యూనియన్ భవన నిర్మాణానికి రు. 8 వేలు విరాళంగా ఇచ్చారు.

కార్మిక సంఘం తరఫున యూనియన్ అధ్యక్షులు ప్రవిర్‌ఎపిక్ తదితరులు యాజమాన్యంతో ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ కాగితం మిల్లులోని కార్మికుల వేతనాలు, ఇదే మిల్లుకు చెందిన మరి రెండు యూనిట్‌లలోని వేతనాల కన్నా తక్కువగా వున్నాయి. అయితే ఇందులోని యంత్రసామగ్రి, కార్మిక నిపుణత మిగతా వాటితో సరిసమానంగా వుంది.

అంతేగాక ఈ యూనిట్‌లో పైకి ఖర్చులు తక్కువ ప్రధాన ముడిసరుకైన వెదురు కూడా తక్కువ ధరకు లభిస్తోంది. అందువల్ల కనీస వేతనాన్ని రు 88కి చేయాలని అంటే రు. 1.00 చొప్పున పెంచాలని యూనియన్ ప్రతిపాదించింది. ఈ విషయమై సంప్రదింపులకు యాజమాన్యం అంగీకరించింది. (పి. ఎస్. ఎస్.)

ఎ.ఐ.టి.యు.సికి అనుబంధం

ఒంగోలులో సినీ ఎంప్లాయీస్ యూనియన్

ఒంగోలు అక్టోబరు 21

ఒంగోలులో సి ఐ. టి యుకు అనుబంధంగావున్న సినీ ఎంప్లాయీస్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కృషివలన ఎ ఐ. టి యు.సి కి అనుబంధించబడిందని, ఎట్టణంలో హోటలు వర్కర్సు యూనియన్ పెట్టబడుక పిజయగితున్నదని 200మంది సభ్యులారా మురా వర్కర్సు యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈనెల 12 వ తేదీన ఒంగోలులో జరిగిన ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య రిపోర్టు ఇస్తూ తెలియచేసారు

సమావేశానికి శ్రీ షేక్ జిలాని అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్లూరి చిన వెంకటేశ్వర్లు గత సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు, నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పొత్తూరి నారాయణరావు, శ్రీ ఎద్దు సుబ్బారావు, శ్రీ మన్నే వెంకటేశ్వర్లు శ్రీ చంగిటి గగయ్య, శ్రీ సూదనగుంట వెంకయ్య, శ్రీ బత్తిన వెంకటసుబ్బారావు శ్రీ కటా జగ్గయ్య వరల్లో పాల్గొన్నారు.

రావినూతలలో యూనియన్ బ్రాంచి

అద్దంకి తాలూకా రావినూతల గ్రామంలో ఈనెల 11 వ తేదీన యూనియన్ బ్రాంచి అఖిల ఇండియా బ్రాంచికి జిల్లా వైస్ చైర్మన్ శ్రీ పోతుల చెంచయ్య ప్రారంభోత్సవం జరిపారు.

బ్రాంచి డెవలప్‌మెంటు సెక్రటరీ శ్రీ రవీంద్రనాథ్, ఒంగోలు బ్రాంచి సెక్రటరీ శ్రీ కె వీరయ్య ప్రసంగించారు. బ్రాంచు సెక్రటరీ శ్రీ సురేష్ బాబు వందన సమర్పణ చేశారు.

మైకా కార్మిక సంక్షేమ కమిటీ సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 21

ఆంధ్రప్రదేశ్ మైకా గనుల కార్మిక సంక్షేమనిధి కమిటీ, సబ్‌కమిటి సమావేశం ఈ నెల 2 తేదీన కలెక్టరేట్లలో, 4 తేదీ నెల్లూరులో కలెక్టరు అధ్యక్షతన జరిగింది

సమావేశానికి శ్రీ ఎ. అర్ నాయుడు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ మైకా లేబర్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ జక్కుల ఆదిశేషయ్య మైకా కార్మికుల ప్రతినిధి శ్రీమతి చంద్రగిరి కాంతమ్మ, మైకా గనుల యజమానుల ప్రతినిధి శ్రీ మారెంరెడ్డి రమణారెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ వెంకట సుబ్బయ్య, జిల్లా అధికారులు సమావేశానికి హాజరయారు

సమావేశంలో 1974-75 సంవత్సరం ఆర్థిక రిపోర్టును కార్యదర్శి శ్రీ సుబ్బరామయ్య ప్రవేశపెట్టారు.

మైకా కార్మికుల పిల్లలు చదువుకుంటున్న వారికి మార్కులతో నిమిత్తం లేకుండా స్కాలర్ షిప్పులు మంజూరు చేయుటకు, కమిటి సమావేశం ప్రతి 3 మాసాలకు ఒకసారి జరపాలని, సీతారామ మైకాగని కార్మికులు ఇళ్ళు మరమత్తు చేసుకొనుటకు ఇంటికి రు 15 వందల చొప్పున 18 మందికి కార్మికులకు సొమ్ము మంజూరు చేసింది సుంజూరు కార్మికులకు మందులు సరఫరా చేసేందుకు లక్ష రూపాయలు సమావేశంలో మంజూరు చేశారు.

చీరాల తాలూకా తాపీపనివారల సంఘం ఏర్పాటు

చీరాల, అక్టోబర్ 21

చీరాల తాలూకా తాపీపనివారు దాదాపు 701 మంది అక్టోబర్ ఒకటో తేదీన అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ వి సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై ఏర్పాటు చేసుకొన్నారు.

ఇండిస్ట్రియల్ రిలేషన్సు ఆఫీసర్ శ్రీ ఎస్ ఎస్.రాయల్ సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ కేలం సుబ్బారావు,కార్యదర్శిగా శ్రీ ముత్యాల లక్ష్మీనారాయణ కోశాధికారిగా శ్రీ అద్దంకయ్య ఎన్నికైనారు.

కనీస వేతన చట్టం అమలుకై విజ్ఞప్తి

నూజివీడు తాలూకా రైస్ అండ్ ఆయిల్ మిల్ వర్కర్స్ యూనియన్ తీర్మానం

నూజివీడు, అక్టోబరు 20

కనీస వేతన చట్టం అమలు జరిపించాలని, రోజువారీ కార్మికులకు కూడా ప్రావిడెంటుఫండు అమలు జరపాలని, వారాంతపు శలవులు, పనిగంటల అమలు, రిజిష్టర్లలో కార్మికులపేర్లు నమోదు చేయించుటకు చర్యలు తీసుకోవాలని ఎటు త్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రైస్ అండ్ ఆయిల్ మిల్ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవంలో తీర్మానాలు చేశారు.

ఈ వార్షికోత్సవము యీ నెల 12 న యూనియన్ అధ్యక్షులు శ్రీ డి సన్యాసిరావు అధ్యక్షతన నూజివీడులో జరిగింది

ఎఐటియుసి రైస్ యూనియన్ నాయకులు శ్రీ తోట్టిపల్లి సత్యనారాయణ, కృష్ణాజిల్లా రైస్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వెలంకి సుబ్బారావు, జిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ కొరాడ నరసింహారావు, నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని జగన్నాథరావు ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులు, కార్మిక వర్గ కర్తవ్యాలు, మితవాద శక్తుల కుట్రలనుండి కార్మిక వర్గాన్ని కాపాడుకోవలసిన అవసరం. కార్మిక వర్గాన్ని యెదుర్కొంటున్న బోనస్ చట్టం, అధిక ధరలు. కనీస వేతనాల అమలు, మొదలైన విషయాలను గూర్చి ప్రసంగించారు.

కార్మికులు గత రెండు సంవత్సరాలుగా సాధించిన విజయాలు, యూనియన్ నిర్మాణాన్ని కట్టుదిట్టం చేయవలసిన అవసరాన్ని గూర్చి వివరించి సమర్పించబడింది

తొలుత జిల్లా క్రేడ్ యూనియన్ నాయకులు జి రామకృష్ణమూర్తికి మృతికి సంతాపం ప్రకటిస్తూ మౌనం పాటించారు

శ్రీ డి సన్యాసిరావు అధ్యక్షులుగా, శ్రీ మిద్దెనాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ గొర్లె కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీదాసరి లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ దూరెడి సత్యనారాయణ కోశాధికారిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సభానంతరం నాయకులు కార్మికులంతా యూనియన్ పతాకాలతో నూజివీడు పట్టణంలో ప్రదర్శన జరిపారు. యూనియన్ ఆఫీసువద్ద జండా ప్రతిష్ఠాపనతో వార్షికోత్సవం ముగిసింది

జిల్లా కలెక్టరుకు మెమోరాండం

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి తరఫున ఈనెల 17 న నూజివీడు క్యాంపులోవున్న కృష్ణాజిల్లా కలెక్టరుకు మెమోరాండం యిచ్చారు.

మెమోరాండంలో ప్రధాని ప్రకటించిన 21 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో భాగంగా తక్షణమే అనేక సంవత్సరాలుగా కార్యం చేయబడుతున్న ఇండస్ట్రలాలు మరుగు, బూస్వాముల ఆక్రమణలో వున్న వేలాది ఎకరాలు బంజరు, పోరంబోకు భూములను భూస్వాములనుండి తొలగించి, భూమిలేని పేదలకు పంపకం గురించి వెంటనే చర్యలు ప్రారంభించాలని, పేదలకు పారిపులగావున్న, సాగులాయకి భూములు 'డి' పారెట్టుచేసి పేదలకు ఎంపిజీ చేయాలని, గతంలో పట్టాలిచ్చిన సాగుదార్లకు వ్యవసాయాభివృద్ధికి రుణాలు, గొటపు బావుల నిర్మాణం, విద్యుచ్ఛక్తి, పంపుసెట్లు యివ్వటానికు సహకరించాలని, వ్యవసాయ కార్మికులు చేతివృత్తులు వారికి, చిన్న రైతులకు వసతి సౌకర్యం కల్పించాలని, వాణిజ్య వ్యాపారులు వీరికి రుణాలు యిచ్చుటకు సిద్ధంకావడం లేదని వీరికి ప్రత్యామ్నాయ రుణ ఎరవతి కల్పించాలని వ్యవసాయ కార్మికులకు కూలి చట్టాని అమలు జరిపించాలని కోరారు

ఈ మెమోరాండం యిచ్చి కలెక్టరుతో చర్చించుటకు వెళ్ళిన రాయబార వర్గంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని జగన్నాథరావు, కార్యవర్గ సభ్యులు సుంకాసాని విశ్వేశ్వరరావు, అక్కినేని సత్యనారాయణ వున్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు మెమోరాండం తీసుకొని రాయబార వర్గంతో చర్చించుటకు సమయంలేదని, వ్యక్తిగత సమస్యలు ఏమైనా వుంటే చెప్పమన్నారు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి నిరాకరించిన కలెక్టరు వైఖరి కొంత అసంతృప్తికి దారి తీసింది (పి వి.)

యువజన సమాఖ్య కార్యకర్తలసమావేశం

మంగళగిరి, అక్టోబరు 21

మంగళగిరి పట్టణ తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 9 వ తేదీన శ్రీ బి. రోశిరెడ్డి అధ్యక్షతన మంగళగిరిలో జరిగింది

సమావేశంలో గుంటూరు జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వెంకటప్పయ్య తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కోట శ్రీ రామమూర్తి ప్రస్తుత దేశ, అంతర్జాతీయ పరిస్థితులు, యువజనుల కర్తవ్యం వివరించారు.

నూతక్కి గ్రామంలో జరిగిన సమావేశానికి శ్రీ ఎన్. రామారావు అధ్యక్షత వహించారు.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వెంకటప్పయ్య, శ్రీ కోటారామమూర్తి ప్రసంగించారు

చనవల్లపూడి యువజనసంఘ సమావేశానికి శ్రీ డి వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగింది సమావేశంలో శ్రీయుతులు శ్రీ రామమూర్తి, వెంకటప్పయ్య ప్రభృతులు ప్రసంగించారు.

కుప్పతిప్పలుగా వస్తున్న ఇళ్ళస్థలాల దరఖాస్తులు

— కడపజిల్లాలో

కడప, అక్టోబరు 20

ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించినప్పటినుండి కడపజిల్లాలో సంవత్సరాల తరబడిమూల పడివున్న గృహ వసతి సమస్యలు, సరికొత్తగా పెట్టుకొన్న అర్జీలు కుప్ప తిప్పలుగా అధికారులకు చేరుతున్నాయి.

కడపతాలూకా ఖాదర్ ఖాన్ కొట్టాలు, రాచిన్నాయుపల్లె, వాకపడు హరిజనులు, వెనుకపడిన తరగతులు వారు పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ ఈశ్వరరెడ్డి నాయకత్వాన ఇటీవలనే జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారును కలుసుకొని ఇళ్ల సమస్యలపై చర్చించారు.

పాత కడప హరిజనులకు ఇళ్ల వసతికై 2 సంవత్సరాల క్రితం భూమిని కొనడం జరిగినప్పటికీ, రైతులు కోర్టులకు వెళ్ళడం ఇంత కాలయినా జరిగింది

ఈ సమస్యలపై జిల్లా సంక్షేమశాఖ అధికారి సమాధానమిస్తూ ఆ స్థలాన్ని వెంటనే సర్వేచేసి, ప్లాట్లుగా విడదీసి పట్టాలిస్తామని ఖాదర్ కొట్టాలో వుండేవర్గ ఏనాది కులాల వారికి తగినచోట వెంటనే స్థలాలు చూపించబడతాయని తెలిపారు.

ప్రొద్దుటూరు తాలూకా మదూరు శివార్లలోని తిప్పేటుఓబయిలె గ్రామంలో దిబ్బ ఖాళీచేసే భూమిని కొనవలసిన అవసరం లేకుండా గ్రామ కంఠంభూమి వున్నదని వారు సంక్షేమశాఖ అధికారికి తెలిపారు

ఆ భూమిని వారం రోజులోగా సర్వేచేసి, ప్లాట్లు విడగొట్టి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమశాఖ అధికారి తెల్పారు.

కలక్టరువద్దకు రాయబారం

కడప తాలూకా కాజీపేట ఫిర్కా అప్పనపల్లె శివారు మల్లాయపల్లె హరిజనులు, వాకపడు హరిజనులు పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. ఈశ్వరరెడ్డి నాయకత్వాన ఈ నెల 22వ తేదీన జిల్లాకలెక్టరును కలుసుకొని బంజరు పంపకంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

మల్లయపల్లె హరిజనవాడకు సమీపంలోని బాజీపేట, శుంకేసుల పొలములో నూరు ఎకరాలు డి సి. ల్యాండు వుందని, ఆ భూమిని ఆ గ్రామంలోని పెద్దరైతులు బినామీ పేర్లతో సాగుచేస్తున్నారని తెలిపి, పెద్ద రైతులను భూమినుండి తొలగించి గ్రామ హరిజనులకు ఆ భూమిని ఇవ్వాలని కోరారు.

పాత కడప హరిజనవాడ సమీపంలో ఎర్రకుంటలో ఇదివరకు పంపకం చేయగా మిగిలిన 25 ఎకరాల బంజరుభూమిని మనిషికి ఒక ఎకరం చొప్పున పాతకడప హరిజనులకు మంజూరుచేయాలని కోరారు.

ఈ సమస్యలను కలెక్టరు సావధానంగా విని వారంరోజుల్లో విచారణచేసి పరిష్కరిస్తామని హామీ యిచ్చారు.

కడప ఆర్. డి. వో వద్దకు రాయబారం

ఉప్పలపాడు హరిజనుల యిళ్ళ సమస్యపై

కడప, అక్టోబరు 20

కడప జిల్లా జమ్మలమడుగు తాలూకా ఎస్. ఉప్పలపాడు గ్రామ హరిజనులకు యిళ్ళు కట్టించి యివ్వాలని, ఆ గ్రామ క్రిస్టియన్ కుటుంబాలవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, తాలూకా కమ్యూనిస్టు కమిటీ తరఫున ఆర్. డి. వో వద్దకు రాయబారం వెళ్ళి కోరటం జరిగింది.

ఈ గ్రామ హరిజనులను 1973లో పట్టాలు కిచిన స్థలం చదును చేయించి ఏటాలివ్వాడు. వారికి యిళ్ళు కట్టించి యివ్వాలని కమిటీ తరఫున శ్రీ మద్దులేటిరెడ్డి ఆర్. డి. వోకు విజ్ఞప్తి చేశారు

అలాగే అర్జీలు పెట్టుకున్న యిళ్ళు లేని 75 క్రిస్టియన్ కుటుంబాల వారికి క్వార్టర్ దగ్గరున్న రైతుల భూమిని కొనుగోలు చేసి కుటుంబానికి 5 సెంట్లు చొప్పున స్థలాలు యివ్వాలని. జమ్మలమడుగు టౌన్‌లో రోడ్డు విస్తరణకోసం బంకులు తొలగిస్తున్న సమయం వేదలకు తగిన యితర అడుబాటు స్థలాలు చూపాలని ఆయన కోరారు

ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకోగల బంకులవారికి తగిన ప్రభుత్వ స్థలాలు ఎక్కడైనా వుండే చూస్తామని అన్నారు.

హరిజనులకు 70 ఎకరాలకు పట్టాలు

కడపజిల్లా ముద్దనూరు సమితి బి డి.ఓ జమ్మలమడుగు ఆర్ డి వో కృషివల్ల యీనెల 24 30కుటుంబాల హరిజనులకు పెద్దంధూరు సున్నపురాళ్ల వల్ల స్థలాలు కుటుంబానికి 2½ ఎకరాల చొప్పున ఆర్ డి వో సమక్షంలో అహశీల్దారు పట్టాలు ప్రదానం చేశారు.

సంగీత నృత్య కళాశాలకు ప్రారంభోత్సవం

కోట గ్రామంలో

కోట అక్టోబరు 20

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా కోట గ్రామంలో నూతనంగా ఏర్పడిన జూనియర్ మహిళాకళాశాల ఆవరణలో యీ నెల 9 న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సంగీత నృత్య కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంగా మైనర్ ఇరిగేషన్ శాఖమంత్రి శ్రీ లనం వెంకటరెడ్డి అధ్యక్షతన సభజరిగింది. కోట సమితి అధ్యక్షులు శ్రీ నల్ల ఎర్రెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతం చెప్పగా సినినట శ్రీమతి జమున మాట్లాడుతూ సంగీత కళాశాలు ఏర్పాటుకు ప్రభుత్వం సహాయపడటం అనందదాయకమన్నారు శాసనసభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి యిళ్ల స్థలాలు, బంజరు భూములకు సంబంధించి ఉత్తర్వులు అమలులో రెవెన్యూశాఖ నిర్లక్ష్యతను విమర్శించారు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ అందగాండితనం, అవినీతి నిర్మూలనకు తీవ్ర ప్రయత్నిస్తున్నామన్నారు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాణి వందన సమర్పణ చేశారు.

రు. 95 1/2 లక్షల రుణం మంజూరు

శ్రీకాకుళం కేంద్ర సహకార బ్యాంకుచే

శ్రీకాకుళం, అక్టోబరు 20

శ్రీకాకళంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు అనుబంధ ప్రాథమిక వ్యవసాయ సహకార ఎపెక్టి సంఘాలలో ఇటీవల 49 2 మంది సభ్యులను చేర్చుకొని సభ్యులకు రు. 96½ లక్షల స్వల్పకాల రుణాలను మంజూరు చేసింది

మంజూరు చేసిన రుణంలో రు 72 82 లక్షలు నగదు సు, రు. 23 08 లక్షలు ఎరువు రూపంగా 1973 ఖరీఫ్ ఎంటుకు అందచేసింది

రానున్న రబీ సీజన్‌కు ఇప్పటికే 21 104 మంది సభ్యులకు కోటి 3 లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేసింది.

చిట్టత్తూరులో విద్యుదీకరణ పథకం ప్రారంభం

శ్రీకాళహస్తి అక్టోబరు 20

కాళహస్తి తాలూకా చిట్టత్తూరు ఎదకానికి ఈనెల 6వ తేదీన శాసన సభ్యులు శ్రీ ఎం. దశరథరామిరెడ్డి యిటీవల ప్రారంభోత్సవం చేసారు

ఈ సందర్భంలో జరిగిన సభకు డివిజనల్ ఇంజనీర్ అధ్యక్షత వహించారు

ఈ పథకం 9 గ్రామాలకు సుమారు 8½ లక్షల వ్యయంతో ప్రభుత్వం చేపట్టినది ఆయన రెండో రైతులను ముందుగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని కోరారు.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కార్మికుల పోరాటం

23-10-75 గురువారం విశాలాంధ్ర 5

లేఖలు

గోల్కొండ, కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లను మదిరలో ఆపాలి

మహాశయా!

ఇటు విజయవాడ గుంటూరు లాంటి పట్టణాలకు వెళ్ళే వ్యాపారస్తులుగాని అటు రాజధానికి హైదరాబాదు వెళ్ళే అనేక ప్రజల సౌకర్యాలకోసం గోల్కొండ, కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్ళను మదిర స్టేషన్‌లో ఆపడం ఎంతగానో ఉపయోగకరంగా వుంటుంది.

ప్రతినిత్యం ఉయ్యూరు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కు విజయవాడ, గుంటూరు ఎట్టణాలకు ఇరవైమందికి వ్యాపార అవసరాలకు నిమిత్తం అనేకమంది వ్యాపారస్తులు వెళ్ళేరు అవసరాలు తీర్చుకొని తిరిగిగమ్యాన్ని చేరుకోడానికి వీలుపడుతుంది ప్రస్తుతం యీ రైలు మదిరలో ఆగని కారణంగా ఉదయం 12 గంటలకు తరువాత వచ్చే ప్యాసింజరుకు వెళితే అది ఒకరోజు సాయంత్రం 4 గంటలకు మాత్రమే విజయవాడ చేరుకోవడం మూలాన ఎంతోఇబ్బంది కలుగుతోంది.

అలాగే మన రాజధాని అయిన హైదరాబాద్ వెళ్ళడానికి పగటి పూట ఏ మాత్రం అవకాశం లేకుండా వున్నది ఉదయం విజయవాడనుంచి వస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ అందరికి అనుకూలమైన 7గంటల సమయంలో మదిర చేరుకుంటుంది దీనిలో హైదరాబాద్ ప్రయాణంచేసి తమ పనులు చూచుకొని తిరిగి అది రోజున సుఖముగా చేరుకొనుటకు అవకాశం వుంటుంది.

కాబట్టి సౌత్ సెంట్రల్ రైల్వే అధికార్లు ఆలోచించి మదిర స్టేషన్‌లోగోల్కొండ కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపుచేసి ప్రయాణీకులకు సదుపాయాన్ని కలిగించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
పూట్ల మాధవరావు,
మదిర.

వెల్ఫేర్ హాస్టళ్ళలో విద్యార్థుల దుస్థితి

మహాశయా

జమ్మలమడుగులో ప్రభుత్వ సెమ్యూలు కులాల కాలేజి విద్యార్థుల హాస్టళ్ళు రెండు (ఎ-బి), హైస్కూలు విద్యార్థుల హాస్టళ్ళు రెండు (ఎ బి) ఉన్నాయి.

ఈ నాల్గింటిని ఒకే కాంపస్‌లో ప్రభుత్వం నిర్మించిన భవనాల్లోనే నడుపుతున్నారు. ఇక్కడ 100 మందికి పైగా వుంటే, హరిజన తదితర బలహీనవర్గాల విద్యార్థులకు కనీసావసరాలు తీరే వసతి కూడా లేనందువల్ల చదువులు సాగింపలేక పోతున్నారు.

వీరికి కరెంటు వసతిలేదు. 300 మందికి కాంపస్‌లో ఒక్క లెట్రిన్ కూడా లేదు నలుగు హాస్టళ్ళకు ఒక్కటేబావి. ఒకటి గిలక వంపునీరులేదు. గనక బావిదగ్గర అంతా వన్‌వేట్రాఫిక్. రెండు హాస్టళ్ళకు మాత్రం పేరుకు వంటగది, భోజనం గదులున్నాయి. మిగతా రెండు హాస్టళ్ళు వాటికి కూడా నోచుకోలేదు.

హైస్కూలు విద్యార్థులకు ఇంతవరకూ పాఠ్యపుస్తకాలు అందలేదు. ఇంటర్మీడియట్ విద్యార్థులు కాలేజీలో చేరి రెండు నెలలయినా, డిగ్రీ విద్యార్థులు చేరి నెలరోజులైనప్పటికీ వారికి హాస్టల్లో మాత్రం వసతి లేదు. ఒకవేళ హాస్టల్లో ఖాళీలున్నాయి మరొకపక్క అప్లికేషన్లు పెట్టుకున్న వారికి సీట్లు ఇవ్వలేదు. కాలేజీ విద్యార్థులకు లైబ్రరీసౌకర్యంలేదు, ఈ విషయాలను అధికార్లు గమనించి తగువసతి సమకూర్చి విద్యార్థుల చదువులకు తోడ్పడాలని కోరుతున్నాను.

ఇట్లు
వి. స్వామిదాస్,
బి. ఎస్ సి
మూడవ సంవత్సరం.

సర్వేజరిగి,

రేపే విడుదల

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో

విజయవాడ -	శ్రీ రామా టాకీస్
గుంటూరు -	శ్రీ రాధాకృష్ణ టాకీస్
విశాఖపట్టణం -	రామకృష్ణపిక్చర్‌ప్యాలెస్
రాజమండ్రి -	జయశ్రీ టాకీస్
కాకినాడ -	సత్యగౌరి టాకీస్
ఏలూరు -	వెంకటేశ్వర టాకీస్
తెనాలి -	రత్నా టాకీస్
చీరాల -	శాంతి థియేటర్
నెల్లూరు -	న్యూటాకీ పిక్చర్‌ప్యాలెస్
ఒంగోలు -	శ్రీ సీతారామ ప్యాలెస్
మచిలీపట్నం -	శ్రీ దుర్గా మహల్
గుడివాడ -	బాలాజీ థియేటర్
భీమవరం -	నటరాజ్ థియేటర్
తణుకు -	రాయల్ టాకీస్
అమలాపురం -	కమలేశ్వర టాకీస్
విజయనగరం -	వెంకటేశ్వర టాకీస్

★ ★ ★

హైద్రాబాదు -	కమల్
హైద్రాబాదు -	బాలాజీ
సికింద్రాబాదు -	చిత్రాఐ
బాలానగర్ -	శోభన
ఖైరతాబాదు -	మీరా
ఖమ్మం -	రాఘవ

★ ★ ★

తిరుపతి -	ప్రతాప్ టాకీస్
చిత్తూరు -	గురునాథ్ టాకీస్
బళ్ళారి -	రాయల్ టాకీస్
కర్నూలు -	శ్రీరామ్ (70 ఎం.ఎం)
కడప -	లక్ష్మీరంగపిక్చర్‌ప్యాలెస్
అనంతపూర్ -	గౌరి సినీ కాంప్లెక్స్

కె.వెంకటరామరెడ్డి సమర్పణలో రవిరాజ్ కంబైన్స్

సంతానం-సౌభాగ్యం

నిర్మాత: కేశవజయరామ్ దర్శకత్వం: ఎస్.ప్రకాశరావు

రఘురామ (తారకరామ రిలీజ్) శ్రీతారకరామ

కాయలలిత హక్కుదార్లు: నటకేశ్ ఫిలిం ఎక్స్ఛేంజ్

కూచిపూడిలో తపాలా బిళ్లల విడుదల

మచిలీపట్నం, అక్టోబరు 22

భారతీయ సాంప్రదాయక నృత్య రీతులను పాటిస్తూ ప్రచురించిన ప్రత్యేక తపాలా బిళ్ళలను కూచిపూడి నృత్యానికి జన్మస్థానమైన కూచిపూడి గ్రామంలోని సిద్ధేంద్ర కళా క్షేత్రంలో నిన్న విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు విడుదల చేశారు.

ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఏ యన్ రాఘవాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

విశాలాంధ్ర చిత్రాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి వెంకటేశ్వరరావు ఎడిటర్ ఏ రాఘవాచారి, ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-520004 R No 1136/75



నోటిఫికేషన్ — III

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హరిజన సంక్షేమశాఖ

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు మరియు రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు

చివరితేది పొడిగింపు

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు, భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, గుర్తింపబడిన వెనుకబడిన తరగతుల, హరిజన క్రిస్టియన్‌ల మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు యిచ్చేందుకు దరఖాస్తు పారములు చేరవలసిన ఆఖరు తేదీ 30-9-75. కాని కొన్ని కోర్సులకు సంబంధించి కాలేజీలలో అడ్మిషన్‌లు పూర్తికానందువల్ల దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేదీ 31-10-75 వరకు పొడిగించబడినది.

(సం.) టి. మాధవరావు,
హరిజన సంక్షేమ శాఖ

DIPR/1242/75

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు, మంగళగిరి

Rc. No. 2196/75 B1 Date 20-10-75

ఈ క్రింద నుదహరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్ల నిర్ణీతపారములలో కమిషనరుగారికి ది 1-11-75 మంగళవారము సాయంత్రం 4 గంటల లోపు అందునట్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు కమిషనరుగారిచే మున్సిపల్ ఆఫీసునందు అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లు అంగీకరించుటకు లేక రాకరించుటకు కౌన్సిలులేక కాంట్రాక్టుకమిటీకి అధికారమున్నది టెండరు పారములు ది 10-11-75 సాయంత్రం 4 గంటలలోగా మున్సిపల్ ట్రెజరీలో ఖరీదు చెల్లించి కొందవచ్చును. కాంట్రాక్టు డాక్యుమెంట్లు అన్ని పనిరోజులలో ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	అంచనా విలువ	డిపాజిట్	పారము ఖరీదు
1.	రహదారిరోడ్డునుండి స్కూల్ ఆఫీసువరకు తారు రోడ్డు వేయుట	8000/-	400/-	8/-
2.	రజకుల వీధిలో వున్న పబ్లిక్ బావికి అర్జంటు రిపేర్లు చేయుట	570/-	30/-	1/-
3.	హనుమంతునిమిడ్డె వద్ద నుండి షావుల వరకు డ్రయిను కట్టుట	2600/-	130/-	3/-
4.	షేక్ బాజా వీధికి రబ్బిష్ వేయుట	2300/-	115/-	2/-
5.	జి వెంకటేశ్వర్లు యింటివద్ద నుండి విట్రా సాంబశివరావు యింటివరకు మెటల్ రోడ్డు వేయుట	2100/-	105/-	2/-
6.	వెంకట్ సాంబశివరావు యింటివద్ద నుండి శివరామకృష్ణయ్య యింటి వరకు మెటల్ రోడ్డు వేయుట	800/-	40/-	1/-
7.	" డ్రయిను కట్టుట	3000/-	150/-	3/-
8.	అజయనగర్‌లో రబ్బిష్‌రోడ్డు వేయుట	1550/-	75/-	2/-
9.	అమృతమ్మ యింటివద్ద నుండి రాజారావు యింటివరకు మెటల్ రోడ్డువేయుట	2000/-	100/-	2/
10.	నెమ్మలి సుబ్బారావు యింటివద్దనుండి ముత్తమ్మ యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట	1600/-	8/-	2/-
11.	షేక్ నబీసాహెబ్ యింటివద్దనుండి షేక్ పీరా యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట	50/-	25/-	1/-
12.	యనమదలవారి వీధికి మెటల్ రోడ్డు వేయుట.	2800/-	140/-	3/-
13.	ట్రంకురోడ్డునుండి స్లాటర్ హౌస్ వరకు మెటల్‌రోడ్డు వేయుట	3800/-	190/-	4/-
14.	మైలారు కొట్టానవద్దనుండి కాలవ వైపుకు డ్రయిను కట్టుట.	7000/-	350/-	7/-
15.	జంజనం ఆదినారాయణయింటివద్దనుండి హౌస్సేన్ కట్ట వరకు డ్రయిను కట్టుట	5500/-	275/-	6/-
16.	విజయలక్ష్మీటాకీస్ రోడ్డునకు రిటైనింగు వాల్ కట్టుట	6900/-	345/-	7/-
17.	లాల్‌బహదూర్ నగర్‌లో బావి నిర్మించుట	6500/-	325/-	7/-
18.	వుద్దంటి రంగారావు యింటివద్ద నుండి రచంరోడ్ వరకు డ్రయిను కట్టుట	5400/-	270/-	5/-
19.	జి. శాతయ్య యింటివద్ద మెటల్ జి. వందనం యింటివరకు డ్రైన్ కట్టుట	3400/-	170/-	3/-
20.	వెల్లి వెంకటసుబ్బయ్య యింటివద్ద నుండి నాడాల బుడే ఇంటి వరకు డ్రయిను కట్టుట	7900/-	395/-	8/-
21.	దామర్ల ముసలయ్య యింటివద్ద నుండి వల్లిభాయిన యింటి వరకు డ్రయిను కట్టుట	7100/-	355/-	8/-
22	వడపూడి రోడునకు మెటల్ వేయుట	4300/-	215/-	4/-
23	8 వ వార్డులో కొల్లి విక్రం యింటివద్ద నుండి శేషగిరిరావు యింటి మీదుగా తూర్పునవున్న డ్రయిను వరకు డ్రయిను కట్టుట	7700/-	385/-	8/-
24.	నారాడిపోవద్దనుండి గోలి వీరాస్వామి లేనువరకు డ్రయిను కట్టుట	4000/-	200/-	4/
25	రోడ్ల మరమ్మత్తులకు మెటీరియల్సు సప్లయి చేయుట	3270/-	165/-	3/-
25 (a)	రోడ్ల మరమ్మతులకు పరికరములు సప్లయి చేయుట.	1240/-	65/-	1/-
26.	25 H P. మోటారు పంపుపెట్టుసప్లయి చేసి బిగించుట.	3000/-	150/-	3/-

(సం) పి. సూర్యనారాయణ
కమిషనరు.

అమరమూర్తి ఆదుర్తి స్మృతి చిహ్నంగా జరిగే లలిత సంగీత పాటల పోటీలు విజయవాడలో జరుగుతాయి. వివరాలకు గీతా ఫీచర్స్, గాంధీనగరం, విజయవాడ-3

గమనిక : భారతంలో ఒక అమ్మాయి చిత్రములోని పాత్రలను హిందీలో పోషించుటకు ఏ హిందీ నటులు న్యాయం చేకూర్చగలరో మీ అభిప్రాయమును ఈ చిత్ర దర్శకులైన శ్రీ దాసరి నారాయణరావు, 15/B హెన్స్‌మన్ రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు-17 గారికి తెలియజేయ గోర్తాము.